# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12బుధవారం 4 డిసెంబర్ 2024

Digital Edition





# దివ్యాంగులకు గుడ్ న్యూస్..

## త్వరలోనే పెన్షన్లు పెంచుతాం :

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఉన్న 10లక్షల మంది దివ్యాంగుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. త్వరలోనే దివ్యాంగుల పెన్షన్లు పెంచుతామన్నారు.వారి స్వయం ఉపాధి కోసం స్కూటర్లు ఇస్తామని చెప్పారు. దివ్యాంగులు తమ లోపాలను చూసి బాధ పడొద్దని, మీ ప్రతిభ చూస్తే మీరు సకలాంగులకు తక్కువేమి కాదన్నారు. చిన్న లోపాన్ని చూసుకొని మానసికంగా కుంగిపోవద్దని ఆత్మ న్యూనత అవసరం లేదన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇవాళ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీతక్క హాజరై మాట్లాడారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, ఉపాధి కోసం నిధులు వెచ్చిస్తున్నామని, దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.50కోట్లు కేటాయించిందని ప్రత్యేకంగా జాబ్ పోర్టర్ ను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు ఇస్తున్నామని గుర్తు చేసారు. వికలాంగుల పింఛన్ ను కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా పెంచడం లేదని, యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లనే మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కృషి తోనే

## హైదరాబాద్ కి మంచి నీరు



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి తోనే హైదరాబాద్ కి మంచి నీరు వచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.5,827 కోట్లతో చేపడుతున్న పలు అభి వృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు.3500 కోట్లతో రోడ్ల అభివృద్ధి, ఏడు ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్కు ఇంటర్ ఛేంజ్ పనులకు శంకుస్థాపన చేశారు. తాగుటి సరఫరాకు ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ రూ.45కోట్లతో 19 రిజర్వాయర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రపంచంతో పోటీపడుతున్న హైదరాబాదులో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 7 వేల కోట్లతో హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 3, 2024 ఈరోజు. డిసెంబర్ 03, 2023 నాడు తెలంగాణ తీర్పు ఇచ్చిన రోజు.. డిసెంబర్ మొదటి వారంలో విజయోత్సవాలు.. భవిష్యత్ కార్యాచరణ నిర్వహించుకుంటామని తెలిపారు. పీజేఆర్ హైదరాబాద్ కి నీళ్లు రావాలని కొట్లాడారు. వేసవి కాలం వచ్చిందంటే చాలు.. బిందెలు పట్టుకొనే నిరసన తెలిపేవారు. అలా చేయడం వల్లనే హైదరాబాద్ కి కృష్ణా, గోదావరి నీళ్లు వచ్చాయని తెలిపారు.



# 150 కోట్లతో సుందరీకరణ పనులు..

ప్రజా గొంతుక డెస్క్ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో రైజింగ్ వేడుకలు నిర్వహించారు. ఐమ్యాక్స్ సమీపంలోని హెచ్ఎండీఏ మైదానంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు హాజరయ్యారు.సందర్భంగా పలు కీలక ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పనులనకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని సీఎం ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను అందించారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన తలసాని

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నేతల తలసాని శ్రీనివాస్ యాదవ్ కలిశారు. తన సోదరుడు కుమార్తె పెళ్లి ఉండటంతో ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రిని కలిసినట్లిగా ఫోటోను విడుదల చేశారు.శుభకార్యానికి ఆహ్వానిచేందుకు వెళ్లారని ఇందులో రాజకీయం లేదని చెబుతున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ వ్యవహారాల్లో అంటీముట్టనట్లుగా ఉన్నట్లుగా మొదటి నుంచి ప్రచారం జరుగుతోంది. మొదట తన కుమారుడికి సికింద్రాబాద్ లేదా మల్కాజిగిరి లోక్ సభ టిక్కెట్ కోసం గట్టిగా ప్రయత్నించిన ఆయన తర్వాత ఇస్తామని చెప్పినా పోటీకి వెనుకడుగు వేశారు. కారణం ఏమిటో తెలియదు కానీ ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా పని చేయలేదని చెబుతారు.



# ఇక ప్రజా పోరాటాలే



ప్రజా గొంతుక డెస్క్ వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రేపు ఆ పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం జరగనుంది. పార్టీ బలోపేతం అంశంతో పాటుగా చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజాపోరాటం ఎలా చేయాలనే అంశంపైనా రేపటి సమావేశం ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది.తాడేపల్లిలో రేపు జరగబోయే భేటీలో.. పార్టీ బలోపేతం, నిర్మాణంపై దృష్టి సారించడం చర్చించనున్నారు. అలాగే పార్టీ పరంగా కమిటీల ఏర్పాటు, వాటి భర్తీపై చర్చించే అవకాశం కనిపిస్తోంది. ఇక.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో..రాబోయే రోజుల్లో పార్టీ తరపున నిర్వహించాల్సిన ప్రజా పోరాటాలపైన చర్చించనున్నట్లు భేటీలో సమాచారం. అలాగే ఒక ప్రణాళికను రూపొందించి.. ఎలా ముందుకు వెళ్లాలనేదానిపై వైఎస్ జగన్ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.ఈ భేటీకి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జనరల్ సెక్రటరీలు, పార్టీ సెక్రటరీలకు ఆహ్వానం వెళ్లింది. ఇదిలా ఉంటే.. పార్టీ బలోపేతం కోసం సంక్రాంతి తర్వాత వైఎస్సార్‌సీపీ అధినేత క్షేత్రస్థాయి పర్యటన చేపనున్నట్లు ఇది వరకే ప్రకటించారు. ప్రతీ బుధ, గురు వారాల్లో పూర్తిగా కార్యకర్తలతోనే గడుపుతూ.. వాళ్ల నుంచి సలహాలు స్వీకరించనున్నట్లు ప్రకటించారాయన.



# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం..

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ రాజధాని అమరావతిలో ఈ రోజు ఉదయం ప్రారంభం అయిన ఏపీ కేబినెట్ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. ఈ కేబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హెూమ్ మంత్రి అనిత తో పాటు ఇతర శాఖల మంత్రులు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఇందులో జలవనరుల శాఖలో జీవో 62 అమలుపై చర్చించారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం పై చర్చించి.. కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే రాష్ట్రంలో గత ఐదేళ్లలో నిర్మాణం ప్రారంభం కాని గృహాల రద్దు చేసే అంశంపై చర్చించారు. సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదించిన 23 అంశాలకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. వీటితో పాటుగా సమీకృత పర్యాటక పాలసీ 2024-29కి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా పాటించాలని కేబినెట్‌లో నిర్ణయించింది. ఏపీ టెక్స్‌టైల్ గార్మెంట్, ఏపీ మారిటైమ్ పాలసీలకు ఆమోదం తెలిపారు. కాకినాడ పోర్టులో బియ్యం స్మగ్లింగ్‌పై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతిపాదనపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాకినాడ పోర్టు భద్రత సహా తదితర అంశాలపై కేబినెట్‌లో ప్రధానంగా చర్చించారు.

# సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి అదనపు కలెక్టర్ నగేష్.

రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్.

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):

మెదక్ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా 02 కే రన్ నిర్వహణ, అనంతరం,క్రీడాకారులు, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాభిమానులతో ఉత్సాహవంతంగా కొనసాగింది,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మంగళవారం డిసెంబరు మూడవరోజు మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఉపాధ్యాయులు జిల్లా అధికారులు, వివిధ శాఖలకూ,చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, తెలిపారు.మెదక్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.మెదక్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అదనపు కలెక్టర. ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తుందని మహిళలకు ఉచిత బస్సు అతిపెద్ద విజయం అని, ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవన్నీ ప్రజలకు అందిస్తూ రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మెదక్ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పాలనాధికారులు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు.2కె రన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచార నిర్వహిస్తున్నామన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, మెదక్ పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానులు ,వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తూప్రాన్ అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 03 :




మెదక్ జిల్లా.తూప్రాన్ అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ బక్క సత్యనారాయణ గౌడ్ గురు స్వామి, కుమారుడు కన్నె స్వామి, సాయికుమార్ స్వామి దేవాలయ గురు స్వామీ చిన్నలింగ్ శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి మరియు గురు స్వాములు ఆధ్వర్యంలో ఇమాంపూర్ గ్రామవాసి బక్క సత్యనారాయణ గౌడ్ గురుస్వామి పూజా కార్యక్రమము బుధవారం రోజున ఉదయం 9:30 గంటలకు మహా పడిపూజ , తూప్రాన్ మండల ప్రజలు మరియు మున్సిపల్ ప్రజలు అందరూ పాల్గొని తూప్రాన్ అయ్యప్ప స్వామి సన్నిధిలో పూజ కార్యక్రమం మరియు అన్న ప్రసాదం అయ్యప్ప భక్తులందరూ మరియు సివిల్ స్వాములు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్న స్వాములు మీ.బక్క సత్యనారాయణ గౌడ్ గురు స్వామి, బక్కసాయి కుమార్ గౌడ్ కన్నె స్వామి.

## ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో జీవ పరిణామ సిద్ధాంత ప్రచార నిర్వహించారు

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘన్పూర్/ ప్రతినిధి



ఉపాధ్యాయురాలు జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో, జీవ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో వైజ్ఞానిక సదస్సు ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ వైజ్ఞానిక సదస్సులో పరిణామ సత్యాన్ని చాటుదాం అనే అంశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు కవితా దేవి కీలక ఉపన్యాసం చేస్తూ, ప్రతి జాతి యథాతథంగా కాకుండా తమ పూర్వీకుల నుండి ఆవిర్భవించిందని , మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జీవులు పరిణామం చెందడం అనేది సహజమైన లక్షణం అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రచురించిన చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని వెల్లడించిన పోస్టర్లు ఉపాధ్యాయులు ఆవిష్కరించారు.భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించిన సదస్సులో ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ ,కిరణ్మయి, రామకృష్ణ ,ప్రసన్నలు కణస్థాయి నుండి జీవుల స్థాయికి నికరంగా ఎలా జరిగిందని సత్యాన్ని విద్యార్థులకు ఉదాహరణలతో తెలియజేశారు.



## వైద్య వైజ్ఞానిక లో ప్రదర్శనలో సిఎస్ఐ పాఠశాల విద్యార్థులు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 03

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామ సీఎస్ఐ పాఠశాల విద్యార్థులు విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో కాట్రపల్లిలోని సి యస్ ఐ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరు ప్రాజెక్టులతో సత్తా చాటారు. ఈ క్రమంలో జరుపుల చందు నాయక్, గైడ్ టీచర్ రాజు నాయక్ మ్యాథ్స్ కేటగిరి కింద రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. దీనిని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమములో పాఠశాల యాజమాన్యం రెవరెండ్ సామ్ జార్జ్ గారు పాల్గొని విద్యార్థులను అభిందించడం జరిగింది. ఈ పోటీల్లో వరుణ్ సందేశ్, అక్షయ్, రూత్విక, హస్మిత, ప్రజ్వల్ కుమార్ మరియు ఉపాద్యాయులు అనిల్ కుమార్, రాజన్న, రాజు నాయక్, ప్రవళిక, శైలజ, బీజయ్, సామెల్,ఉమ, శృతి, మోనియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై బిజెపి పార్టీ ఛార్జ్ షీట్ విడుదల చేసిన:-మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి



:రత్న హెూటల్ వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ ఛార్జ్ షీట్ ను విడుదల చేసి అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్.కాంగ్రెస్ గ్యారంటీల గారడీ 6అబద్ధాలు 66మోసాలు.... 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీల పేరుతో అనేక వాగ్దానాలు సుమారు 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మభ్య పెట్టి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,వరంగల్ జిల్లా పాదయాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా,వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ ప్రముఖ్ బన్న ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ పాపారావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు జలగం రంజిత్, రాణా ప్రతాప్ రెడ్డి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా వియోత్సవాలలో భాగంగా మెగా హెల్త్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ప్రజా పాలన ప్రజా వియోత్సవాలలో భాగంగా పాత మున్సిపాలిటీ క్వార్టర్స్ ప్రాంతంలో పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం బిపి,షుగర్ పరీక్షలను ఎమ్మెల్యే చేయించుకున్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కరోనా కష్టకాలంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని,తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులను నిర్వర్తించిన తిరు మరువలేనిది అన్నారు.పట్టణంలో వాడలు వీధులు పరిశుభ్రంగా ఉంచేందుకు పరిశుద్ధ కార్మికుల సేవలను అందిస్తున్నారని,ప్రజా ఆరోగ్యంలో ప్రారంభించే సేవలు మరువలేనిది అన్నారు.కార్యక్రమంలో స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలిచి నేటికీ ఏడాది

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి నేటికీ ఏడాది కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులుగా తెలంగాణా రాష్ట్రానికి విశేష సేవలు అందిస్తూ అలుపెరుగని పోరాట యోధురాలిగా ముందుకు సాగుతూ వరంగల్ జిల్లా అభివృద్దే తన ధ్యేయంగా కష్టపడుతూ నిత్యం ప్రజల బాగోగులు కోరుకునే మనందరి ప్రియతమ నాయకురాలు కొండా సురేఖ మంత్రివర్యులుకు హృదయ పూర్వక అభినందనలు తెలిపిన 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కలకోట్ల యాకూబ్.

## భారతీయ జనతా పార్టీ,ఎస్ టి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ఆదేశాల మేరకు

క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించిన సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్యు బానోత్ జ్యోతి నాయక్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్:డిసెంబర్:03



భారతీయ జనతా పార్టీ,ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ఆదేశాల మేరకు, క్రియాశీల సభ్యత్వం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ ,జిల్లా కమిటీతో కలిసి పూర్తి సమాచార సేకరణ తీసుకొని పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం చేయడం జరిగింది,మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి తో మర్యాదపూర్వకంగా కలుసుకున్న బానోత్ జ్యోతి నాయక్ రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ,ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, క్రియాశీల సభ్యత్వం నమోదు ప్రక్రియ,

వికారాబాద్ ఇంచార్జ్ గిరిజన మోర్చా రాష్ట్ర మహిళా కో కన్వీనర్యు భువనేశ్వరి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :హైదరాబాద్ :డిసెంబర్:03



భారతీయ జనతా పార్టీ,ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, క్రియాశీల సభ్యత్వం నమోదు ప్రక్రియ, వికారాబాద్ ఇంచార్జ్ గిరిజన మోర్చా రాష్ట్ర మహిళా కో కన్వీనర్ భువనేశ్వరి, జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి నాయక్ దారూరు ఎక్స్ ఎంపీపీ ఉమా పార్వతి రాజు నాయక్ దగ్గర నుంచి ,పూర్తి సమాచార సేకరణ తీసుకోవడం జరిగింది.మరియు, రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్,రంగారెడ్డి జిల్లా మహిళా కన్వీనర్, భాగ్యలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు

## మంద కృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తరిమికొడుతాం ఖబడ్దార్

సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగను విమర్శిస్తే సహించేది లేదు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశిం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



30 ఏళ్లుగా అణగారిన వర్గాల తరపున పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశిం అన్నారు. సామజిక పరివార్తకులు మంద కృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తరిమికొడుతాం ఖబడ్దార్ అని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలలో ఉంటున్న కొంతమంది మాలలు కులాన్ని అడ్డం పెట్టుకొని గల్లీ లీడర్లు చోట మోట పిల్ల బచ్చ గాళ్ళకి మందకృష్ణ మాదిగను విమర్శిస్తే స్థాయి లేదని, సామజిక న్యాయానికి వ్యతిరేకంగా ఉన్న మనువాదులరా విమర్శలు చేసే ముందు నీ మతి సక్కగా ఉందో లేదో చూసుకొని విమర్శలు చేయాలని అయన అన్నారు. ఒకవేళ మతిస్థిమితం సరిగా లేకుంటే ఎర్రగడ్డ పిచ్చి ఆస్పత్రిలో చూపించుకోవాలి అన్నారు. మంద కృష్ణ మాదిగ కాలి గోటికి సరిపోవు నువ్వా మా నాయకుడిని విమర్శించేది ముఖ్యంగా స్థానికంగా ఉండే అంబేద్కర్ సంఘం,మాల మహానాడు నాయకులు ఇంకో సారి మంద కృష్ణ పై విమర్శలు చేస్తే తగిన శాస్తీ చేస్తాం అని అన్నారు . నిజంగా మీకు మాల కులం మీద ప్రేమ ఉంటే ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ వ్యభిచారిల పూటకు ఒక పార్టీ మారే వివేక్ కు గాని గల్లీ చోట మోట నాయకులు మందకృష్ణ మాదిగను విమర్శించే స్థాయి అర్హత లేదని అన్నారు.

# పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిలో చేసి చూపుతున్నాం:ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

సమిష్టి కృషి ఫలితమే ప్రజా పాలన విజయోత్సవాలు
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:







ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది విజయవంతంగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని మందించిన క్రమంలో తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలు భాగంగా ఈ రోజు అర్బన్ డే సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రాంగణం నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు నిర్వహించిన 2 కే రన్ జెండా ఊపి ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి అశ్విని తనాజీ వాకడే. కెఎంసి నుంచి జిడబ్ల్యూఎంసి కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి,మున్సిపల్ కార్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో బల్దీయ కార్మికులకు హెల్త్ కిట్ లను మరియు చలికాల రక్షణ దుస్తువులను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలో,హనుమకొండ జిల్లాలో వచ్చిన అభివృద్ధి మార్పును ప్రజలు గమనించాలని,పదేళ్లలుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండ చౌరస్తలో ఇచ్చిన హామీ మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ అమలు,మాస్టర్ ప్లాన్ కి నిధులను కేటాయించి ప్రజా ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధిని చాటుకున్నారని పేర్కొన్నారు.ఏడాది కాలంలో ప్రజా ప్రతినిధుల ప్రోత్సహం,అధికారుల సమిష్టి సహకారంతో జరిగిందని ఎమ్మెల్యే నాయిని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మీ సురేందర్,సయ్యద్ విజయశ్రీ రాజాలి, మామిండ్ల రాజు,స్థానిక నాయకులు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ,6అబద్ధాలు..66మోసాలు!

కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యం చాట్ షీట్ విడుదల చేస్తూ వరంగల్ రత్న హొటల్లో బిజెపి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ...వరంగల్ తూర్పు నియోజక వర్గంలో గతంలో ఎమ్మెల్యే కొండా సురేఖ కేసీఆర్ ను తీసుకచి స్లామ్ ఏరియా లో ఉన్న వారందరికీ డబుల్ బెడ్ రూం ఇప్పిస్తాం అన్నారు.జర్నలిస్టుల డబుల్ రూమ్ సంగతి తెలిసిందే..కూడా కు అత్యధిక నిధులు వరంగల్ నుండి వెళు తుంది.ఆ నిధులతో హన్మకొండ ను అభివృద్ధి పనులకు కొనసాగుతున్నాయి.వరంగల్ వెనుక బడి పోతున్నాయి..ప్రస్తుతం మంత్రి గా ఉన్నారు.వరంగల్ అభివృద్ధి పనులకు చేయండి.వర్షం వస్తే నీటిలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.అవి అలాగే ఉన్నాయి.ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్,మాజీ శాసనసభ్యులు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ పాపారావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్ షా బిజెపి సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి,జలగం రంజిత్,బన్నా ప్రభాకర్,రాణా ప్రతాప్ రెడ్డి తదితర బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో ఏడాది ప్రజాపాలన విజయోత్సవాలు

"పదేళ్లలో సాధించని అభివృద్ధిని, ఏడాదిలో చేసి చూపించాం"- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




షాద్ నగర్ ప్రజా పాలన విజయోత్సవాలు అంబరాన్ని అంటాయి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి ప్రాజెక్టులు ప్రజల్లో ఆకర్షణ,పొందాయి.పారిశుద్ధ్య కార్మికుల కోసం వైద్య ఆరోగ్య కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా ఉచిత వైద్య పరీక్షలు, హెల్త్ కిట్ల పంపిణీ నిర్వహించారు.పారిశుద్ధ్య కార్మికులతో కలిసి భోజనం చేసి, వారి సేవలకు సన్మానం చేశారు.మహిళా సంఘాలకు రుణాల,మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, ఆర్థిక సహాయంగా చెక్కులను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.."గడిచిన ఏడాది కాలంలో షాద్ నగర్‌లో జరిగిన మార్పు ప్రజలు గమనించాలి.""పదేళ్లుగా రాష్ట్రంలో కనిపించని అభివృద్ధి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైంది."సమిష్టి కృషితో మరింత అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి ఉన్నాం."కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ కమిషనర్,వెంకన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, శ్రీనివాస్, కృష్ణవేణి, స్వరర్ పాషా మహమ్మద్ బాబర్ అలీ ఖాన్, కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూర్ విశ్వం, అగ్గనూర్ బస్వం, రఘు నాయక్,ఇతర ప్రముఖులు: మురళీ మోహన్ (అప్పి), వర్ష గౌడ్, కరుణాకర్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్,ఈ కార్యక్రమం ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అంకితమైందని మరోసారి నిరూపించింది. అభివృద్ధి, సేవలను ప్రజలకు అందించడంలో సమిష్టి కృషి విజయవంతమవుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. షాద్ నగర్ ప్రజా పాలన విజయోత్సవాలు అందరికీ స్ఫూర్తిగా నిలిచాయి.

# సమాజ సేవే లక్ష్యం: షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్

పేద విద్యార్థులకు బెల్టులు, టైలు పంపిణీ
ఉపాధ్యాయులకు టేబుల్స్ అందజేత
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ తన సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూ మంగళవారం చటాన్ పల్లి 3వ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు సొంత ఖర్చులతో బెల్టులు, టైలు పంపిణీ చేశారు. అలాగే, పాఠశాల ఉపాధ్యాయుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని టేబుల్స్ అందజేశారు.ఈ కార్యక్రమానికి మాజీ సభ్యుల చైర్మన్ చల్లా పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నందారం అశోక్ యాదవ్ మాట్లాడుతూ, "విద్య మాత్రమే ప్రతి వ్యక్తిని ఉన్నత శిఖరాలకు నడిపించగలదు. సమాజ సేవతో పాటు విద్యా రంగంలో చేయూతనిచ్చే కార్యక్రమాలు చేపట్టడం తనకు వ్యక్తిగత సంతృప్తిని ఇస్తుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ పద్మావతి, కళావతి, అలాగే స్థానిక నాయకులు పేపర్ శివ, మాల మహేష్, బాలాజీ కృష్ణా రెడ్డి, దేవగిరి సంతోష్, శ్రీరామ్, దేవగిరి మహేష్, నాని గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడుతున్న నందారం అశోక్ యాదవ్ కు స్థానికుల ప్రశంసలు లభించాయి.



# ప్రభుత్వ పాఠశాల స్వీపర్‌కు సొంతంగా రూ. 30,000 వేతనం అందజేత


ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన ప్రాథమిక పాఠశాల స్వీపర్ శ్రీనివాస్ గత సంవత్సరం నుండి జీతాలు అందకపోవడంతో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంత డబ్బులతో అతనికి రూ. 30,000 చెల్లించారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నిధులను స్వీపర్ శ్రీనివాస్‌కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది తమ సేవలకు సముచిత పారితోషికం పొందడం ప్రతి ఒక్కరి హక్కు అని పేర్కొన్నారు. జీతాలు నిలిచిపోయిన వారికి తమ వంతు సహాయం చేయడం బాధ్యతగా భావించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చిందం నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ జంగల్ నరసింహ, కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శంకర్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపుతూ తన కుటుంబానికి చేసిన సహాయాన్ని మరువలేనిదిగా అభివర్ణించారు.ఈ చర్య ఎమ్మెల్యే శంకర్‌కు ప్రజల మధ్య మరింత విశ్వాసాన్ని, అభిమానం చేకూర్చినదని పలువురు అభిప్రాయపడ్డారు.

# శ్రీకాంతచారి బలిదానంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది

షాద్ నగర్ బీఆర్ఎస్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్
శ్రీకాంతచారికి బీఆర్ఎస్ ఘన నివాళులు ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లినట్లు షాద్ నగర్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్ అన్నారు.శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఆయనకు గులాబీ శ్రేణులు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎం.ఎస్ నటరాజన్ మాట్లాడుతూ, "శ్రీకాంతచారి తన ప్రాణాలను తెలంగాణ ఉద్యమం కోసం అర్పించారు. ఆయన బలిదానం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ మరవలేనిదిగా నిలుస్తుంది. ఆయన ఆత్మధైర్యం, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది," అన్నారు.అలాగే, శ్రీకాంతచారి అమరత్వం గురించి మాట్లాడుతూ, "కేసీఆర్ అరెస్ట్, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దమనకాండ చూసి తట్టుకోలేక పోయిన శ్రీకాంతచారి అగ్నికి అహుతి అయ్యారు," అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, గుండు అశోక్, శరత్ కృష్ణ, సందీప్ సింగ్, బీఆర్ఎస్వి నాయకులు శీలం శ్రీకాంత్, తమకొండ రాజశేఖర్, హనుమంతు, నార్ల శ్రీనివాస్, సత్యం ముదిరాజ్, శేఖర్, సంజు నాయక్, ప్రవీణ్, శివ, నవీన్, తేజ యాదవ్, సాయి తేజ, శివ నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరామ్మ రాజ్యంలో మహిళా అభ్యున్నతికి పెద్దపీట..

మహిళా ఆర్థికభివృద్ధికి ఈ పథకం గొప్ప అవకాశం..షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




షాద్ నగర్ పట్టణం పటేల్ రోడ్డులో అక్షయ ఫాన్సీ స్టోర్ అండ్ బ్యాగ్ షాప్ ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ, "ఇందిరా మహిళ శక్తి యూనిట్" లో భాగంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపట్టిన పథకం గొప్ప అవకాశంగా నిలుస్తుందని అన్నారు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అందించడం, రూ. 500లకే వంట గ్యాస్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాలలు జాతీయ స్థాయిలో పెద్ద విజయంగా కొనసాగుతున్నాయని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా నిలిచిందని, మహిళల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఆ రాష్ట్రంలో గర్వనీయంగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధ్యేయం ప్రజాక్షేమం.. లక్ష్యం ప్రగతి పథం..

షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో 2కే రన్ 2కే రన్ సందర్భంగా పరుగెత్తిన ఎమ్మెల్యే శంకర్
ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ వేడుకలు..విజయవంతంగా ప్రజా విజయోత్సవ సభ - పట్టణ కూడలిపై మానవహారం..
నిత్యం ప్రజల్లోనే ఉంటా - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో







షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ప్రజాసంక్షేమ పథకాలను ప్రకటించి, ప్రజల హక్కుల కోసం సమర్పణతో పనిచేస్తానని తెలిపారు. 2కే రన్ కార్యక్రమం సందర్భంగా మినీ స్టేడియం నుంచి పాత జాతీయ రహదారి మీదుగా, పట్టణ కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ప్రజలతో నడిచే ప్రజా సంక్షేమం ధ్యేయంగా, ప్రగతి పథం లక్ష్యంగా ప్రజా విజయోత్సవ సభ నిర్వహించడం ప్రాముఖ్యమన్నారు. ఆయన మాట్లాడిన దానిలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, రుణమాఫీ, వరి ధాన్యానికి బోనస్, ఆరోగ్యశ్రీ మరియు విద్యా విధానాలపై విశేషంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు.పాలకుల దృష్టికి ప్రజలు తమ సమస్యలను తీసుకురావాలని, ఎన్నికల హామీలు నెరవేరుస్తామని, మినీ స్టేడియం పనులపై కూడా చురుకుగా పనిచేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.పురపాలక చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న, డాక్టర్ విజయలక్ష్మి, సీఐ విజయ్ కుమార్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, విజయవంతంగా విజయోత్సవ సభలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఏడాదిలో చేసి చూపెడుతుందన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు...

సమిష్టి కృషి ఫలితమే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు... 2కె రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...






ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ పాఠశాల విద్యార్థిలతో వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ నుంచి వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కె రన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిల్లలతో మున్సిపల్ కార్యాలయం వరకు 2కె రన్ లో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ:-ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల అర్బన్ దే సందర్భంగా వర్ధన్నపేట టౌన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కె రన్ లో మైనారిటీ పాఠశాల విద్యార్థులతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు.విద్యార్థుల కోసం 40శాతం డైట్ చార్జ్ పెంచిన గొప్ప సిఎం రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసినారు.మన వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయించామన్నారు...క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో సెట్ అయిన వారికి నా సొంత నిధులతో వారికి కావాల్సిన కిట్లను అందిస్తామన్నారు....బిఆర్ఎస్ బిజెపి పార్టీలు గత పదేళ్లలో విద్యార్థుల కోసం విద్యార్థుల కోసం ఒక ఆలోచన కూడా చేయాలేదు కాని మన ప్రజా ప్రభుత్వం లో విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు...అనునిత్యం ప్రజల్లో ఉంటూ ఏడాది కాలంలో వర్ధన్నపేట నియోజకవర్గం లో పదేళ్లలో లేని అభివృద్ధికి నిధులు తీసుకొస్తూ ప్రజలకు అండగా ఉంటున్న నన్ను ఒక్కడు కండ్లు పైరులు కమ్మి పిచ్చిపిచ్చిగా మాట్లాడు గతంలో ఒకడు దోచుకునేందుకు వచ్చాడు నేడు దాచుకోన్నందుకు వచ్చాడని మాట్లాడుతున్నాడు ఖబర్దార్ బిడ్డ మాటలు మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడనీ సభ ముఖంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అమృతవర్ణ కౌన్సిలర్లు,మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య,డైరెక్టర్లు మున్సిపల్ కమిషనర్,ఎమ్మార్వో,పోలీసు అధికారులు మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే,నగర మేయర్,కమిషనర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

ప్రజా పాలన విజయోత్సవాలలో వేడుకల్లో భాగంగా హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో రూ.23.50లక్షలతో నిర్మించిన ఈఫిల్ టవర్ మరియు కాజిపేట జంక్షన్ వద్ద రూ. 28లక్షలతో జంక్షన్ సుందరికరణ పనులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,బాల్దీయ మేయర్ గుండు సుధారాణి,కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,అభిమానులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అండతోనేఏడాదిపాలన పూర్తి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట నియోజకవర్గ ప్రజల అండదండలతోనే అభివృద్ధి బాటలో ఏడాది పాలన కొనసాగిందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.మంగళవారం హైదరాబాద్ లోనే అయన నివాసంలో ప్రజలు, నాయకులు ఏడాది పాలనపై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్నా నేరుగా క్యాంపు కార్యాలయానికి వచ్చి కలవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ ముంతోజి లక్ష్మణ్, సీనియర్ నాయకుడు రాజగోపాల్, జిల్లా నాయకులు కుందా మల్లికార్జున్, రేణయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# వలిగొండలో శ్రీకాంతాచారి వర్ధంతి

ఉద్యమకారులను అమరులను గుర్తించకుంటే పతనం తప్పదు

మారగోని శ్రీనివాస్ గౌడ్ వలిగొండ.డిసెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను రాష్ట్రం కోసం అర్పించిన తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య మాట్లాడుతూ అనేక పోరాటాలతోటి బలిదానాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకు ఉద్యమకారులను గుర్తించిన పాపాన పోలేదని ఆ పాపం ఊరికే పోదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తల్లి కడుపు కోత. ఏ విధంగా ఉంటదో ఆ తల్లులకు తెలుసని అలాంటి బిడ్డలు రాష్ట్ర కోసం అనేకమంది బలిదానాలు చేసి అనేక మంది ఉద్యమకారులు జైలు జీవితాలను గడిపి పోలీసుల లాఠీ దెబ్బలు తిని. అనేక త్యాగాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే గత ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే తీయలేదని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం సంతోషించామని కానీ ప్రస్తుత ప్రభుత్వమైన ఉద్యమకారులను గుర్తించాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో కళ్లెం లక్ష్మారెడ్డి బత్తిని రవీందర్ బచ్చు.శ్రీనివాస్. మైసొల్ల.రమేష్ పాతకోట నరేష్ పబ్బు స్వామి మల్ల వెంకటేశం దండ మల్లికార్జున్ పసునూరి లింగస్వామి హైట్ పాముల పుష్ప రాంసింగ. మారగోనినరసింహ గౌడ్ శ్రీనివాసచారి మునికుంట్ల అశోక్ ఎల్లంకి పాండు తదితరులు పాల్గొన్నారు

# బోడుప్పల్లో ఏడాది ప్రజాపాలన విజయోత్సవాలు

సమిష్టి కృషి ఫలితమే ప్రజాపాలన 2కె రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన మేయర్, డిప్యూటీ మేయర్ ,కమిషనర్

ప్రజా గొంతుక న్యూస్/మేడిపల్లి జిల్లా ప్రతినిధి(3 డిసెంబర్ 2024)







ప్రజా పాలన: ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా బోడుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మున్సిపాలిటీ ఆఫీస్ నుండిఅంబేద్కర్ స్టాచ్చ్ వరకు 2కెరన్ బోడుప్పల్ మున్సిపల్ మేయర్ తోటకూర అజయ్ కుమార్ గారు ప్రారంభించారు అనంతరం టూకే రన్ లో మేయర్ పిల్లలతో పాల్గొనడం సంతోషంగా ఉంది అన్నారుఅనంతరం మున్సిపాలిటీ క్వార్టర్స్ లో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును మేయర్, డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ తో కలిపి ప్రారంభించారుఅనంతరం డిపి షుగర్ టెస్ట్ చేయించుకున్నారుఉచిత కంటి వైద్య శిబిరం ను ప్రారంభించి కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని మేయర్ కోరారుబోడుప్పల్ మహిళలతో ఏర్పాటు చేసినటువంటి మహిళల స్టాల్స్ ను డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ ప్రారంభించారు అనంతరం మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు దాన గళ్ళ అనిత యాదగిరి గారు, సుమన్ నాయక్, జక్క పద్మారావు గారు, కమిషనర్ బి శ్రీనివాస్, రెవెన్యూఇన్స్పెక్టర్ సురేష్ గారు, మున్సిపాలిటీ సిబ్బంది పారిశుద్ర కార్మికులు బాలికలు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయండి.ప్రణవ్.

- నిరుద్యోగులకు బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం.- రైతులకు అండగా ఉంటామని రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్ తో స్పష్టం.- ఏడాదిలో ప్రజలకు వారధిగా కాంగ్రెస్ ప్రభుత్వం.- భారీగా తరలిరావాలని కార్యకర్తలకు,యువకులకు పిలుపు..ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



బుధవారం రోజున 4వ తేదీ న పెద్దపల్లి జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు యువకులు,రైతులు,కార్మికులు,ప్రజలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవతో పాటు నిరుద్యోగుల విజయోత్సవ సభ ఏర్పాటు చేశారని తెలిపారు.నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచిందని,ప్రభుత్వం వచ్చిన ఎనమిది నెలల్లోనే సుమారు యాభై వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని పదేళ్లు అధికారంలో ఉండి నిరుద్యోగుల సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.గడిచిన ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని,దేశంలో ఏ రాష్ట్రం చేయనట్టుగా 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని,రైతుల మీద ప్రేమతో 54 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేశామని వరి వేస్తే ఉరి అనే దాని నుండి సన్నపంట వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చే స్థితికి వచ్చామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.అన్ని రకాల వర్గాలను సంతృప్తి పరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు వెళుతుందని ధీమా వ్యక్తంచేశారు.

# హుజూరాబాద్లోకార్డియాలజిస్టుల ను నియమించండి

హెల్త్ మినిస్టర్ దామోదరకు సబ్బని వెంకట్ వినతి - నియోజకవర్గ పరిధిలో గుండె వైద్య నిపుణుల కొరత - త్వరలో నియమిస్తామని మంత్రి రాజనర్సింహ హామీ ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో సమస్యలపై ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ తన గళం వినిపిస్తున్నారు. ఇటీవల జమ్మికుంట సివిల్ హాస్పిటల్ ను సందర్శించి వసతుల కల్పన, వైద్య నిపుణుల కొరత గురించి వెంకట్ వాకబు చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె వైద్య నిపుణుల కొరత, ఆవశ్యకత గురించి తెలుసుకుని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహాను కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. గోల్డెన్ అవర్‌లో ట్రీట్‌మెంట్ అందించేందుకు కార్డియలజిస్టుల అవసరముందని వివరించారు. నియోజకవర్గ పరిధిలో గుండె వైద్య నిపుణులను నియమించాలని కోరారు. తనతో ఉన్న సన్నిహిత్యం కారణంగా మంత్రి సానుకూలంగా స్పందించారని.. త్వరలో అధికారులతో మాట్లాడి గుండె వైద్య నిపుణులను నియమిస్తానని హామీ ఇచ్చారని సబ్బని వెంకట్ వెల్లడించారు. హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తన వంతుగా కృషి చేస్తూనే.. ప్రభుత్వాల పరంగా చేయాల్సిన విషయాలపై సామాజికవేత్త తన వాయిస్ వినిపిస్తున్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ.. పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి సైతం సబ్బని వెంకట్ ఆర్థిక సాయం చేస్తున్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ప్రజా గొంతుకు న్యూస్ డిసెంబర్ 3/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని ఈ రోజు 2024 డిసెంబర్3 మంగళవారం ఉదయం 11గంటలకు కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు . పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటువంటి శాంతి వెల్ఫేర్ డెఫ్ %ఐ% డంబ్ మరియు మెంటల్లీ హాండిక్యాపిడ్ స్కూల్ నుండి మరియు గౌతమి స్పెషల్ స్కూల్ నుండి వచ్చిన 50 మంది దివ్యాంగులు ఆటలపోటీలలో ఉత్సాహముగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు హాజరు అయినారు.ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ%ఠ % సింగరేణి ఛైర్మన్ %ఐ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐ.ఆర్.ఎస్ ఆదేశాల మేరకు ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము, దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కొరకు శాంతి వెల్ఫేర్ స్కూల్, గౌతమి స్పెషల్ స్కూల్ చేస్తున్నటువంటి కృషిని అభినందించారు.ఈ కార్యక్రమానికి జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్), బి.శివ కేశవరావు, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాసరావు, శాంతి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ క్రిసోలైట్ మరియు గౌతమి స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి మరియు ఉపాధ్యాయులు, 50 మంది దివ్యాంగులు, సేవా కో-ఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీ అనిత, సేవా సభ్యులు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాంతచారికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉదృతం చేసిందని తెలంగాణ సమాజాన్ని మొత్తం ముందుకు తీసుకెళ్లినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ అన్నారు.శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆయన ఫొటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,శ్రీకాంతచారి తన ప్రాణాలను తెలంగాణ ఉద్యమం కోసం అర్పించారని . ఆయన బలిదానం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ మరవలేనిదిగా నిలుస్తుందని ఆయన ఆత్మధైర్యం, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది అన్నారు.అలాగే మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీల్ మాట్లాడుతూ శ్రీకాంతచారి జై తెలంగాణ జై తెలంగాణ అంటూ అగ్నికి అహుతి అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి గోశిక జగన్ సిలివేరు శ్రీశైలం కోశాధికారి, బొమ్మిడి సత్తి రెడ్డి సిలివేరు కృష్ణ ఎం డి ఏజాజ్ కోయిగూర బాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 03 :



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన పెద్దకొల్ల సంజీవ్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ప్రముఖ సంఘ సేవకులు, మండల తాజా మాజీ జడ్పీటిసి పబ్బ మహేష్ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం 10,000 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, రాజపేట వెంకటేష్, లక్ష్మీ నరసయ్య, రామా గౌడ్, పంబల సంతు ,పీఎంజి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 5000ఆర్థిక సహాయం అందజేసి ఉదారత చాటుకున్నఎమ్మెల్యే మేఘన్న

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు మండలపరిధి శాఖా పూర్(వై)గ్రామంలో సంధ్య పాగా రాజా పేటనాగమ్మ మహిళ అనారోగ్యంతో బాధపడుతు మరణించడంతో ఈ మరణ వార్త కాంగ్రెస్ నాయకుడు కావలి గోవింద్ కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మెగారెడ్డి మృతురాలు కుటుంబానికి5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కావలి గోవింద్ ఆధ్వర్యంలో ఉదయం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి5000రూపాయలను మంగళవారం ఉదయం వారి కుటుంబ సభ్యులకు అందజేసి వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మెగారెడ్డి ఆదుకున్నడు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రామకృష్ణ,రమేష్,పుట్ట ఉషన్,రంజాన్,మన్యం, శ్రీకాంత్,చెన్నకేశవులు, నాగరాజు,యాదయ్య,ఆటో, మధు,తదితరులు పాల్గొన్నారు.



# చిన్న గొట్టిముక్కలలో ఆర్థిక సాయం చేసిన నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 03 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం.షేక్ రహీమ్ అనారోగ్యంతో బాధపడుతున్నందున 10,000 వేల రూపాయలు, సయ్యద్ ఎజాజ్ అనారోగ్యంతో మృతి చెందాడు వారి కుటుంబానికి 5,000 వేల రూపాయలు, అలాగే గుమ్మడి కృష్ణ మృతి చెందిన విషయం తెలుసుకొని 5,000వేల రూపాయల వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో తిన్న గొట్టుముక్కల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రహ్లాచారి, రామచంద్రరావు, షేక్ అలీ , ఎత్తే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# 6న జిల్లా గౌడ జనహక్కుల పోరాటసమితి సమావేశం


గౌడ సంఘం మాజీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్.
ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట):



ఈనెల 6న కౌడిపల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నారని పాపన్నపేట గౌడ సంఘం మాజీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇట్టి సమావేశంలో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం చర్చించనున్నారని, సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. గౌడ సంఘం పెద్దలు, సభ్యులు ఇట్టి సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# చర్ల మండల బి.ఆర్.ఎస్ బీసీ సెల్ అధ్యక్షులుగా గోరింట్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం లోని చర్ల మండల బీసీ సెల్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నాయి బ్రాహ్మణ కమ్యూనిటీకి చెందిన గోరింట్ల వెంకటేశ్వరరావు ను .బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నియమించారు గోరంట్ల వెంకటేశ్వరావుని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాతా మధు పార్లమెంటరీ మెంబర్ వద్దిరాజు, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి,భద్రాచలం నియోజకవర్గం సీనియర్ నాయకులు రాంప్రసాద్, రవిచంద్ర అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా గోరంట్ల వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ చర్ల మండలంలో చెందిన నాకు బీసీ సెల్ అధ్యక్ష పదవిని గర్వంగా చేపడుతున్నానని రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ ఆత్మగౌరాన్ని కాపాడిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వం లో మళ్లీ పార్టీని అధికారంలో తీసుకువస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెల్ల శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.

# జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ కు అభినందల వెల్లువ...

– కార్యకర్త స్థాయి నుండి డైరెక్టర్ వరకు ప్రయాణం.– పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు.– సామాన్యులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుంది.
ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్



ఇటీవల ప్రకటించిన మార్కెట్ కమిటీలో జగ్గయ్యపల్లి నుండి అవకాశం పొందిన నాయినేని రాజేశ్వర్ రావు ను వెంకటేశ్వర్లపల్లి మాజీ సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని మార్కెట్ కమిటీ ద్వారా అది రుజువైందని, పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి తగిన అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీరవేని పరుశురామారావు,ముంజాల కుమార్ గౌడ్,సుధాకర్,వీరన్న,మున్నుశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బొంపల్లి బిజెపి కార్యకర్తలు ఆర్థిక సహాయం అందజేత...

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండల పరిధిలోనిబొంపల్లి గ్రామనికి చెందిన బిజెపి మండల ఉపాధ్యాక్షులు ముద్దం. శ్రీనువాస్ యాదవ్ గారి నాన్న గారు ముద్దం. నర్సిములు రాత్రి స్వర్గస్తులైనారు ఇంట్టి విషయాని తెలుసుకున్న బిజెపి రాష్ట కార్యవర్గం సభ్యులు కరుణం ప్రహ్లాద్ గారు తాను అందు బాటులో లేకున్న కార్యకర్తల ద్వారా సమచారం తేలుసుకొని వారి ఆత్మకు శాంతి చెకురాలని వారి అంత్యక్రియలకు ఆర్థిక సహయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బొంపల్లిబిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గోనారు

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంఈఓ

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో వెంకట్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బొంపల్లి తండాను మంగళవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులకు మెనూ ప్రకారం క్వాలిటీతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వహకులకు సూచించారు. పాఠశాలలో పలు రికార్డులను,ఎన్ ఏ ఎస్ పేపర్స్, వర్క్ సీడ్స్పరిశీలించారు.

# మందకృష్ణ మనువాది,వివేక్ ను విమర్శిస్తే ఊరుకోము

పూటకో పార్టికి సపోర్ట్ చేసే మాదిగలు,మాల నేతలను విమర్శిస్తే ఖబడ్దార్ మాల విద్యార్థి సంఘం నేత ఏనుపోతుల అరుణ్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-



డిసెంబర్ 1న హైద్రాబాద్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో మతిభ్రమించిన మాదిగలు, మాల సామాజిక వర్గానికి చెందిన నేతలను మా నాయకుడు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మాల విద్యార్థి సంఘం నేత ఏనుపోతుల అరుణ్ కుమార్ అన్నారు. మాలలపై విషం కక్కుతున్న మనువాది మందకృష్ణ మాదిగకు సింహ గర్జనతో తగిన గుణపాఠం చెప్పామని, మాదిగ నేతల తాటాకు చెప్పులకు భయపడే ప్రసక్తే లేదని మాల విద్యార్థి సంఘం నేత అరుణ్ కుమార్ హెచ్చరించారు. అచ్చంపేటలో కొంత మంది మాదిగ చోట మోట నేతలు పూటకో పార్టీలకు సపోర్ట్ చేస్తూ మను వదులుకు సపోర్ట్ గా ఉంటూ మాలలను మనువదులుగా అనడం సిగ్గుగా ఉందన్నారు. మా నాయకుడు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉరుకునేదే లేదని ఆయన హెచ్చరించారు.

# సీత ఇష్టాలనే పాఠ్యాంశాన్ని బుర్రకథ రూపంలో విద్యార్థులచే

పాఠశాలలో ప్రదర్శింపజేసేలా కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



గతంలో బుర్రకథ గ్రామీణ ప్రాంతాల్లో బుర్రకథను ప్రదర్శింపజేసేవారు దానికి తండోపతండాలుగా ప్రజానీకం వీక్షించేవారు. కానీ తనదైన శైలిలో కనుమరుగవుతున్న బుర్రకథను సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులతో అదే పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ పాఠ్యాంశాన్ని బుర్రకథ రూపంలో విద్యార్థులచే ప్రదర్శింప చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో సెల్ పోన్ టీవీ టీవీలతో కాలక్షేపం చేస్తూ జీవిత విలువలను గమ్యాన్ని చేరుకోవడంలో కాస్తా ఇబ్బందులు పడుతున్న తరుణంలో పాఠ్యాంశాన్ని ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పరిరవిల్లుతున్న నేటి రోజుల్లో బుర్రకథ రూపంలో ప్రదర్శింపజేసేలా విద్యార్థులకు శిక్షణను ఇచ్చి బడేటి పిల్లలకు తల్లిదండ్రులను బుర్రకథను తిలకించి పూర్వపు రోజులను గుర్తు చేసుకునేలా బుర్రకథను ప ప్రదర్శింపజేసేలా కృషి చేయడం పట్ల తెలుగు ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ను పలువురు అభినందించారు.

# ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/ చోటుపల్



శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం చౌటుప్పల్ మండల్ దండు మల్కాపురం గ్రామం నందు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా దేవస్థానం నందు వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని పూజా కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది అని కార్య నిర్వహణ అధికారి ఎస్. మోహన్ బాబు ప్రకటనలో తెలియజేసినారుపూజా క్రమముల వివరములు అమ్మవా రికి అభిషేకములు ప్రత్యేక కుంకుమార్చన లు చేయడం జరిగినది.

# ప్రభుత్వ గుర్తింపు లేకుండా కళాశాలలు నడిపిస్తున్న ప్రైవేట్ ఇంటర్ యాజమాన్యల పైన క్రిమినల్ కేసు లు పెట్టాలి -ఏబీవీపీ

**ప్రజా గొంతుక డిసెంబరు 3 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**






అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున దేవరకొండలో ఉన్నటువంటి పలు ప్రవేట్ జూనియర్ కళాశాలలకు పర్మిషన్ లేకుండా నడిపిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ తో దేవరకొండ లోని భవిత జూనియర్ కళాశాల వద్ద ఏబీవీపీ నాయకులు ఆందోళన ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ ఇంచార్జ్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ నల్లగొండ డి ఏ ఈ ఓ ప్రవేట్ యాజమాన్యాలకు అమ్ముడుపోయి ఈరోజు జూనియర్ కళాశాలలకు పర్మిషన్ లేకుండా విచ్చలవిడిగా ఇష్టారాజ్యంగా ప్రైవేట్ యాజమాన్యాలు నడుస్తున్న పరిస్థితి మనం నల్గొండ జిల్లాలో ఎన్నో చూస్తున్నాం యొక్క ప్రైవేట్ యాజమాన్యాల విషయంలో గతంలో ఎన్నోసార్లు ఈ యొక్క డి ఐ ఈ ఓ కి తెలియజేసిన ఇంతవరకు ఆ యాజమాన్యాల పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఎందుకు ఉన్నారు అని ప్రశ్నించారు. అదేవిధంగా యొక్క ప్రైవేట్ యాజమాన్యాలు ఏ విధంగా అంటే విద్యార్థుల పట్ల ఇలాంటి ఆలోచన లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు తీసుకుంటూ ఫీజులు వసూలు చేస్తూ ఎగ్జామ్ ఫీజులు కట్టుకుంటున్న పరిస్థితి మనం చూస్తున్నాం ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు గడువు నేటితో ముగియనుంది. అయినా జిల్లాలో ఇంటర్ బోర్డు పర్మిషన్ లేకుండా ఏడు కళాశాలల్లో అడ్మిషన్లు నిర్వహించి తరగతులను నిర్వహిస్తున్నాయి. నేటితో పరీక్ష ఫీజు గడువు ముగియనుండడంతో ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. నవంబర్ 27 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు చివరి తేదీ ఉండగా ప్రభుత్వం మరోసారి డిసెంబర్ మూడో తేదీ వరకు గడువు తేదీని పెంచింది. దీంతో మంగళవారం నాటికి పరీక్ష ఫీజు గడువు తేదీ ముగియనుంది. నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలను ఏర్పాటు చేయడంతో ఇంటర్మీడియట్ బోర్డు ఈ కళాశాలలకు అనుమతి ఇవ్వలేదు. గత కొన్ని సంవత్సరాలుగా పరీక్షా తేదీ చివరి డేట్ వరకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం బోర్డులో ప్రైవేటు కళాశాలల యజమానులు వారిని తమ దారిలోకి తెచ్చుకొని హడావుడిగా పర్మిషన్లు తెచ్చుకోవడం సాధారణమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో గత సంవత్సరం అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజును కట్టుకోవద్దని బోర్డు కఠిన నిర్ణయం తీసుకోవడంతో గత సంవత్సరం ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించి పరీక్ష ఫీజు కట్టుకునేందుకు అనుమతులు తెచ్చుకు న్నాయి. విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అనుమతులను ఇవ్వాలని వచ్చే సంవత్సరంలోగా ఇంటర్ బోర్డు నియమ నిబంధనల ప్రకారం కళాశాలల భవనాలను ఏర్పాటు చేసుకుంటామని కోర్టుకు అఫిడవిట్ సమర్పించడంతో కోర్టు గత సంవత్సరం అనుమతులు లేని కళాశాలలకు పరీక్ష ఫీజు కట్టుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఇంత జరిగినా న ఈ ఈ సంవత్సరం సంప కూడా ప్రైవేట్ కళాశాలలు నిబంధనల ప్రకారం తమ కళాశాలలను ఏర్పాటు చేసుకోకుండా ఎలాంటి జంకు బొంకు లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లను ఇచ్చాయి. అయితే ఈ సంవత్సరం ఇంటర్ బోర్డు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేని కళాశాల ల విద్యార్థుల పరీక్ష ఫీజులు కట్టుకునేందుకు అనుమతి ఇవ్వవద్దని ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో తమ పరిస్థితి ఏమిటో తెలియక అనుమతులు లేని కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు మాత్రం ప్రతి సంవత్సరం ఇది జరిగే తంతేనని విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మొండి మాటలు చెబుతూ వస్తున్నాయి.కళాశాలలకు అనుమతులు రాకపోవడానికి కారణాలు ఇవి.. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం కళాశాలల భవనాలు లేకపోవడంతో బోర్డు వాటికి అనుమతులు ఇవ్వడం లేదు. జిల్లాలో ఏడు ప్రైవేట్ కళాశాలలు అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహించాయి. షాపింగ్ కాంప్లెక్స్అనుమతులు లేని కళాశాలలో ఇవి..చిట్యాల మండల కేంద్రంలోని సరస్వతి జూనియర్ కళాశాల. ఈ కళాశాలలో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ నాలో కలిపి 165 మంది విద్యార్థులు ర్నావుతున్నారు.నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఇందులో 202 మంది విద్యార్థులు చదువుతున్నారు.దేవరకొండ పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల, ఇందులో 341 మంది విద్యార్థులు చదువుతున్నారు.కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి ప్రకర్ష ఒకేషనల్ జూనియర్ కాలేజ్. ఇందులో 150 మంది విద్యార్థులు చదువుతున్నారు. దేవరకొండ పట్టణంలోని భవిత జూనియర్ కళాశాల, ఇందులో 186 మంది విద్యార్థులు చదువుతున్నారు.దేవరకొండ పట్టణంలోని శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల, ఇందులో 157 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు.మాల్ పట్టణంలోని డాక్టర్ వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఇందులో 65 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వం ఈ కళాశాలలకు అనుమతి ఇవ్వకపోతే ఈ విద్యార్థుల భవితవ్యం అగమ్య గోచరంగా మారుతుంది.లు, ఫంక్షన్ హాల్స్ మధ్య కళాశాలల భవనాలు ఉండడం, ప్లే గ్రౌండ్ లేక "పోవడం, బిల్డింగ్ అనుమతులు లేకుండా భవనాలను నిర్మించడం, ఫైర్ సేఫ్టీ తదితర అనుమతులు లేకుండా కళాశాలలు నడుస్తుండడంతో జిల్లా ఇంటర్ ఇడియట్ బోర్డు అధికారి వీటికి అనుమతులు ఇవ్వడం లేదు. జిల్లాలో 116 6 మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం.. నల్లగొండ జిల్లాలో అనుమతి లేకుండా ఏడు ప్రైవేటు జూనియర్, ఒకేషనల్ కళాశాలలు నడుస్తున్నాయి. వీటిలో 1166 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీటిలో అత్యధికంగా దేవరకొండ నియోజకవర్గంలోనే ఐదు కళాశాలలు ఉండడం గమనార్హం.ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులునమోదు చేయాలి.. యలమల గోపీచంద్ఇంటర్ బోర్డు అనుమతి లేకుండా కళాశాలలను నిర్వహిస్తున్న కళాశాలల యాజమాన్యాలపై ప్రభుత్వం క్రిమినల్ కేసులను నమోదు చేయాలని ఏబీవీపీ ఉమ్మడి నల్గొండ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ డిమాండ్ చేశారు. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పరీక్షఫీజులు కట్టించుకుని యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ కళాశాలను మూసి వేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడమోని సంతోష్, శంకర్, ప్రేమ్, ప్రవీణ్, బన్నీ, ఆకాష్, విజ్జయ్, చెన్న, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజయోత్సవాలలో ఎమ్మెల్యే జారే

**ప్రజా గొంతుక డిసెంబర్ 3 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి**



అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రగొండ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించే ప్రజా విజయోత్సవాలలో అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ.పాల్గొని ముందుగా మూడు కోట్ల అరవై లక్షల ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించినటువంటి సీసీ రోడ్లు,గ్రావెల్ రోడ్లను ప్రారంభించడం జరిగింది.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదవ విడత మంజూరు చేసిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి సుమారు 35,32,900 రూపాయల విలువైన చెక్కులు ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు నేరుగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.ప్రజల సహకారం మరవలేనిదివారికి జీవితాంతం ఋణపడి ఉంటా అని ప్రజల మద్దతుతో ఎమ్మెల్యే గా ఎన్నికై నేటికి ఏడాది పూర్తి అయ్యిందని నాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నెలబెట్టుకుంటా ఈ సంవత్సర కాలంలో చాలా అభివృద్ధి జరిగిందనిమిగిలిన నాలుగు సంవత్సలాలలో మరింత గా అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధిలో ముందు ఉంచుతానని విద్యా,వైద్యం,వ్యవసాయ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా,ప్రతి పథకం పారదర్శకంగా ప్రజలకు చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని.కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీలలో సగానికి పైగా ప్రజలకు అందుతున్నాయని త్వరలోనే మిగిలిన పథకాలు కూడా ప్రజల ముందుకు తీసుకురావడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రభుత్వ మండల అధికారులు.వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి వర్గీకరణ వెంటనే అమలు చేయాలని దేవరకొండ


**ప్రజా గొంతుక డిసెంబర్ 3 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**



నియోజకవర్గం ఇన్చార్జి పొట్ట మురళి మాదిగ డిమాండ్ చేశారు కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ వర్గీకరణ చేయకుండా మాదిగల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి తీరును మాదిగలంతా గమనిస్తున్నారు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కొన్ని గంటల సమయంలోనే మీడియాతో రేవంత్ రెడ్డి మాదిగల మీద ఎంతో ప్రేమ ఉన్నట్టు మాదిగల 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం సుప్రీంకోర్టు తీర్పు అని చెప్పి మాదిగలకు వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని చెప్పిన రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఇన్ని నెలలు గడుస్తున్న వర్గీకరణ ఎందుకు చేయడం లేదని డిమాండ్ చేసిన పొట్ట మురళి మాదిగ అదేవిధంగా మాలలు తెలంగాణ రాష్ట్రంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఎన్ని మీటింగులు పెట్టి ఎన్ని పోరాటాలు చేసిన వర్గీకరణ ఆగే ప్రసక్తే లేదు కచ్చితంగా వర్గీకరణ జరిగి తీరుతుందని తెలియజేశారు రాజ్యాంగబద్ధంగా ఎస్సీ వర్గీకరణ ఇది మాదిగలకు న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది రేవంత్ రెడ్డి వర్గీకరణ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే రాష్ట్రంలో ఉన్న మాదిగలంతా ఒకటై ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి వస్తది అని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ తరి గోవర్ధన్ దర్శనం శివ ఎర్ర విజయ్ చాట్ల ప్రశాంత్ పొట్ట రత్నయ్య జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## రైతు బంధు అందరికీ అందే అవకాశం మాత్రం లేదు.

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతు బంధు పథకానికి సంబంధించి కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.రైతు బంధు అందరికీ అందే అవకాశం మాత్రం లేదు. రైతు భరోసా పథకాన్ని వచ్చే నెల సంక్రాంతి తర్వాత అమలు చేస్తామని, నిధులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో రైతు బంధు విషయంలో ఈ ముఖ్యమైన నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.రైతు బంధు పథకం కింద ఎకరాకు పదిహేను వేల రూపాయలు పెట్టుబడి సాయాన్ని ఇస్తామని ఎన్నికలకు ముందు ప్రకటించారు.అయితే రైతు భరోసా పథకం తర్వాత రైతు బంధు పథకాన్ని కూడా అమలు చేయాలని తెలంగాణ సర్కార్ భావిస్తుంది.గత ప్రభుత్వం రైతు బంధు పథకానికి శ్రీకారం చుట్టింది. ఎకరాకు పది వేల రూపాయలు చెల్లించింది.భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ రైతు బంధు పథకాన్ని చెల్లించింది. రెండు సీజన్లలో రైతు బంధు పథకాన్ని అందచేసేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వంనిర్ణయం తీసుకుంది. ఇందుకోసం దాదాపు 7,300 కోట్ల రూపాయలను కూడా ఒక్కొక్క విడతకు కేటాయించింది. దీంతో రైతులు పంటలు వేసుకోవడానికి,ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయడానికి ఈ నిధులను వినియోగించే వారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకూ రైతు బంధు పథకాన్ని అమలు చేయలేదు.వంద ఎకరాలున్న వారికి కూడా రైతు బంధు ఎలా ఇస్తామన్న ప్రశ్న పాలకుల నుంచే వినిపించాయి.అయితే తాజాగా నిర్ణయించిన ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు, ఆదాయపు పన్ను చెల్లించే వారికి మాత్రం రైతు బంధు పథకాన్ని వర్తింప చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సీజన్ కు 7,500 రూపాయల జమ చేయాల్సి ఉండగా ఈ నిబంధనలను అమలులోకి తెచ్చినట్లు తెలిసింది.

## ఆటోయూనియన్ సమస్యలను పరిష్కరించండి.

**తమ సమస్యలకు పరిష్కారం లభించకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం.తెలంగాణ ఆటో ట్యాక్సీ డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నంద కిషోర్రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఆటో %ఉ% ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ఐకాస ప్రతినిధులు ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**



ఆధ్వర్యంలో ఆటో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసితెలంగాణ ఆటో %ఉ% ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ ఐకాస ప్రతినిధులు యం.డి హాబీబ్ బి.యం.యస్ , ఎ.రవి యన్.టి.ఎ.డి.యు, పల్లెర్ల రవి టి.ఆర్.టి.ఎ.కె.టి.యు లు కలసిఅందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆటో %ఉ% ట్యాక్సీ డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నంద కిషోర్,ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహాసంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి రవి శంకర్,గత 9 నెలల క్రితం ఆటో సంఘాలతో జరిగిన చర్చల్లో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను మరిచిన ప్రభుత్వం ఇప్పటికీ సానుకూల నిర్ణయాలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు ఉపాధి కొరకు అవలంబించాల్సిన చర్యలపైనా, అక్రమంగా నడుస్తున్న ఓలా, ఊబర్, రాపిడో వంటి సంస్థల పై నిషేధం విధించాలన్న డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ప్రధానమైన డిమాండ్లను చని పోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలి.రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వార్షిక రూ. 12,000 అందించాలి.ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాన్ని వేగవంతం చేయాలని వినతిపత్రంలోను అంశాలను వివరించారు. దానికి సానుకూలంగా స్పందించి ఆటో యూనియన్ కు న్యాయం చేయడంలో కొంత జాప్యం జరగవచ్చని, త్వరలోనే అన్ని ఆటో మరియు ప్రైవేట్ రవాణా సంఘాలతో చర్చలు నిర్వహించి సమగ్రమైన న్యాయం చేకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఆ ప్రతినిధుల్లో ఎం.డి. హాబీబ్ (బీ.యం.ఎస్), ఎ. రవి (ఎన్.టి.ఎ.డి.యు), పల్లెర్ల రవి (టి.ఆర్.టి.ఎ.కె.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్ పాల్గొన్నారు ప్రముఖంగా ఉన్నారు.అదే విధంగా డిసెంబర్ నెలలో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే,ముఖ్యమంత్రి రేవంత్ ఇంటిని ముట్టడిస్తామని ఆటో సంఘాలు హెచ్చరించాయి.

# సివిల్స్ లో అలిండియా మొదటి ర్యాంకర్ దివ్యంగురాలే జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు.
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి):





మంగళవారం, జిల్లా కేంద్రంలోని మెదక్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో,అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని, ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డి డబ్ల్యు స్వరూప, డిపిఆర్ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు.. అదృష్టం,అని అన్నారు.దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21 కి పెంప, చేసినట్లు వివరించారుఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ సౌకర్యం కల్పించడంతోపాటు, మెదక్, నర్సాపూర్ బస్టాండ్లలో వారికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసేందుకు దివ్యాంగులందరికీ అందరికీ తెలిసేలా నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత ఆర్టీసీ డిఎం తో సంప్రదించి చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు %+%-32 ఆఫీసులో దివ్యాంగులకు వయోవృద్ధులకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు ఎవరూ ఇబ్బంది పడకుండా వీరికి ప్రత్యేక వీల్ చైర్ తోపాటు ప్రత్యేక రాంపులు ఏర్పాటు చేసి వారు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే జిల్లాలో కొనసాగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో వారికున్న రిజర్వేషన్ ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వరూపను ఆదేశించారు. దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం 5 వైకల్యాల నుంచి 21 వైకల్య లక్షణాలకు పెరిగాయాన్నారు దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .చెప్పేదే చేయాలి చేసేదే ఆచరించాలి అనే నినాదంతో మనం చనిపోయిన కూడా మన అవయవాలు దానం చేయడం వల్ల వేరొకరికి ప్రాణం నిలబడుతుందంటే అవయవ దానంపై ముందుండాలన్నారు.జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం సమాన అవకాశాలు కల్పించేలా వారికున్న చట్టాలకతీతంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, చెప్పారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసాపత్రాలతో కండువాతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ సెక్రటరీలకు ప్రశంసా పత్రాల అందించారు.మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు ముఖ్య అతిథులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి దేవయ్య, ఉపాధ్యక్షులు నజీర్ హుస్సేన్, నర్సాపూర్ దివ్యాంగుల యూనియన్ ఇంచార్జ్ శ్రీకాంత్ సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## సరిగ్గా ఏడాది క్రితం రాష్ట్రంలో నియంత పాలనకు చరమ గీతం

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రుల సమిష్టి నిర్ణయాలతో కాంగ్రెస్ ఏడాది పాలనలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో వెలిగిపోతున్నదని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు.ఈ ఏడాది కాలంలో దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి ప్రజల మన్ననలు పొందిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలనకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సరిగ్గా ఏడాది క్రితం రాష్ట్రంలో నియంత పాలనకు చరమ గీతం పాడి ప్రజా పాలన ఏర్పాటుకు తెలంగాణ ప్రజలు సంపూర్ణంగా సహకరించారు. గడీల పాలన, ఫామ్ హౌస్ పాలనతో విసిగిపోయి, అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సంపూర్ణ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నిర్ణయంతో నేడు రాష్ట్రం రైసింగ్ తెలంగాణగా దూసుకుపోతున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన ప్రజలకు, ఆయా నియోజక వర్గాలలో ప్రజల మనసులను గెలిచి విజయం సాధించిన శాసన సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఆర్టీసీ బస్సులో మహిళలకు ఫ్రీ జర్నీ, ఆరోగ్యో శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కే గ్యాస్ కనెక్షన్లు, రైతులకు పంట రుణమాఫీ, ధాన్యానికి రూ,.500 బోనస్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో ఒక్క ఏడాది లోనే సుమారు 54 వేల 500 ఉద్యోగాలు ఇచ్చి యువతను అదుకున్నామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. డ్రగ్స్ నివారణకు కృషి జరుగుతుందన్నారు. మూసి నది పునర్ జీవన పథకం ఒక అద్భుతమన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి..

రాష్ట్ర అధ్యక్షులు గద్దె రాకేష్ అన్నారు...
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను తక్షణమే 6000కు పెంచడంతోపాటు ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు మంగళవారం నాటి పిసిసి అధ్యక్షుని హోదాలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ కొడంగల్ లో నిర్వహించిన ఆమరణ నిరాహార దీక్ష వేదికలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉద్ఘాటనఎన్నికల హామీ మేరకు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం అయినా ఈరోజు నుంచే తమ పెన్షన్ను 6000 చేయాలని అరగుండు గీయించుకొని చెవిలో పూలు పెట్టుకొని నల్ల బ్యాడ్జీలతో వినూత్న రీతిలో నిరసన తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందంలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను తక్షణమే 6000కు పెంచడంతోపాటు ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు మంగళవారం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంగా సంఘం నేతలతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎ?

## ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ మూడవ తేదీ అర్బన్ డే సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ నుండి బస్టాండ్ ,తంగడపల్లి రోడ్డు గుండా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు బత్తుల శ్రీశైలం వైస్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్లు అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు మెప్మ సిబ్బంది రాజకీయ ప్రముఖులు ,స్వచ్ఛంద సంస్థల వారితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య నీటి సరఫరా సిబ్బందిలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందించి సన్మానించడం జరిగినది. పారిశుద్ధ్య వీధి దీపాల నిర్వహణ నీటి సరఫరా సిబ్బందికి పిపిఈ కిట్లు రేడియం జాకెట్, గ్లౌజెస్ శీతాకాలం దృష్ట్యా మంకీ క్యాప్స్ మరియు ఇతర సామాగ్రిని అందజేయడం జరిగినది అలాగే అన్ని కాలనీలలో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ను గుర్తించి అక్కడ చెత్త పారవేయ కుండా క్లీన్ చేసి రంగూలీలు వేయడం జరిగినది. 10వ వార్డులో చైర్మన్ చేతుల మీదుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ (ఇందిరా మహిళా శక్తి యూనిట్)ను ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి స్థానిక వార్డు కౌన్సిలర్ బోడిగె అరుణ బాలకృష్ణ ,ఎండి బాబా షరీఫ్ 20వ వార్డు కౌన్సిలర్, శ్రీధర్ రెడ్డి మేనేజర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

మెదక్ పట్టణ. మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహణ.
ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది):






జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ...ప్రజా విజయోత్సవాల మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కు . ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలో మరింతగా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు., ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.అనంతరం మెదక్ మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు లో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ బ్లడ్ శాంపిల్ తో టెస్ట్ చేయించుకున్నారు. . మున్సిపాలిటీలో 150 మంది పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారందరికీ 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏదేని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా నియోజకవర్గ రెసిడెన్షియల్ పాఠశాల ని ఏర్పాటు చేసి అందరికీ విద్య అందుబాటులోకి నినాదంతో ముందుకుపోతున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, సన్న దాన్యానికి 500 బోనస్, 200 లోపు యూనిట్లు వినియోగదారులకు ఉచిత విద్యుత్, 500లకు రాయితీపై గ్యాస్ ఇస్తున్నామని తెలిపారు. త్వరలో ఇండ్లు లేని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడం ప్రజలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షణ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ సంధ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ నవీన్, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లో హార్స్ డయాసిస్ పోటీలు

అద్భుతంగా ఆకట్టుకున్న విద్యార్థులు ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో,





శంషాబాద్ మున్సిపాలిటీ లోని : ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన హార్స్ డయాసిస్ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభతో అద్భుతంగా ఆకట్టుకున్నారు. విద్యార్థుల క్రీడా నైపుణ్యాలు చూసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బి. ఆనంద్ విద్యతో పాటు క్రీడల ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు.ఫాదర్ ఆనంద్ విద్యార్థులు ప్రతిభను అభినందిస్తూ, వారి కృషి పాఠశాల నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తోందని కొనియాడారు.ఈ కార్యక్రమానికి డివైడెడ్ ఫాదర్ వై. బాలశౌరి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కీర్తి ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ బి. ఆనంద్, క్రీడాకారుల అభివృద్ధి కోసం అనేక సదుపాయాలు అందుబాటులోకి తెస్తున్నందుకు ప్రత్యేకంగా ప్రశంసలందుకున్నారు.విద్యార్థులలో నైపుణ్యాలను మెరుగుపరచడంలో క్రీడలు కీలకమైన పాత్ర పోషిస్తాయని స్పష్టమైంది. ఇది శారీరక ఆరోగ్యం, సామాజిక సంబంధాల మెరుగుదలతో పాటు, జీవిత నైపుణ్యాలను పెంపొందిస్తుందని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు.విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు కీలకమని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది. అవి విద్యార్థులలో ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవడానికి దోహదం చేస్తాయని వారు అన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి మా లక్ష్యం ..

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్
ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



వేంసూరు మండలం - అడసర్లపాడు గ్రామం, రాయుడు పాలెం గ్రామం మరియు రాజుగూడెం గ్రామాల్లో - ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా అడశర్లపాడు గ్రామం లో 31 లక్షలు తో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం, 13 లక్షలు తో సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం మరియు 20 లక్షలు తో పి హెచ్ సి ప్రారంభం లో మరియు రాయుడు పాలెం గ్రామం లో 22 లక్షలు సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం లో మరియు రాజుగూడెం గ్రామం లో 15 లక్షలు సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు.. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో మీ గ్రామ అభివృద్ధి కీ ఎంతో సహకారం అందించాము అని, త్వరలో రానున్న స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలి అని అని గ్రామస్తులకు తెలియజేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ ప్రచారాలను తిప్పికొడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ గారు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ పథకాల్లో 5 గ్యారంటీ పథకాలు అమలు.... ప్రతి పక్షానికి చెంప చెల్లు మనేలా దేశ చరిత్ర లోనే 2 లక్షలు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు... మహిళ మణులకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు మరియు 500 రూపాయలు కే గ్యాస్ బండ అందిస్తున్న అందుకు గ్రామ, పట్టణ మహిళల్లో పండుగ వాతావరణం... రుణమాఫీ, సన్న రకం వరి ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందించినందుకు రైతు సోదరులు పండుగ చేసుకుంటున్నారు... త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రారంభించటం జరుగుతుంది అని తెలిపారు... ఉమ్మడి ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి ని అందిస్తున్న ఉప ముఖ్య మంత్రివర్యులు శ్రీ బట్టి గారు, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల గారు, మంత్రివర్యులు శ్రీ పొంగులేటి గారు ఆధ్వర్యంలో అభివృద్ధి...డిసెంబర్ 5 వ తారీకు బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో జరగబోయే ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సత్తుపల్లి నియోజకవర్గం లో గ్రామాల్లో, పట్టణాల్లో సంబరాలు మనం అందరం చేసుకోవాలి ఎమ్మెల్యే తెలిపారు... సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతి గ్రామం లో, పట్టణం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు..... ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, జెల్ది జగన్ మోహన్ రావు ,అట్లూరి సత్యనారాయణ రెడ్డి,దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి మరియు వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఇందిరమ్మ కమిటీ,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు..

# స్టేషన్ ఘనపూర్ భవిత కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి






స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని భవిత సెంటర్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల విద్యాశాఖ అధికారి శ్రీ జి కొమురయ్య గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీ బి నరసింహారావు గారు హాజరు అయ్యారు, ఈ సందర్భంగా వారు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతు దివ్యాంగులైన విద్యార్థినీ విద్యార్థులు అందరూ భవిత కేంద్రంలో నిర్వహించేటువంటి అన్ని విధాలైనటువంటి ప్రత్యేక విద్య, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, బిహేవియర్ మోడిఫికేషన్ మరియు సహాయ ఉపకరణాలు మొదలగు ప్రత్యేక విద్య సేవలని అదేవిధంగా ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్ మొదలగు సేవలను అర్హులైన దివ్యాంగుల అందరికీ అందుబాటులో ఉన్నాయనీ, కాబట్టి పిల్లలందరికీ ఇలాంటి సేవలు అన్ని ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతో ఉందనీ, వీటన్నింటిని తల్లిదండ్రులందరూ కూడా పిల్లలకు ఎక్కువగా ఉపయోగపడే విధముగా శ్రద్ధ తీసుకోవాల్సిందిగా వారు కోరడం జరిగినది. మండల విద్యాశాఖ అధికారి జి కొమురయ్య గారు మాట్లాడుతూ భవిత కేంద్రం ద్వారా ఎంతో మంది దివ్యాంగులైన పిల్లలు లబ్ధి పొందుతూ మెరుగైనటువంటి జీవనశైలిని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం మన ఘనపూర్ స్టేషన్ మండలం నుండి పదవ తరగతి పరీక్షలలో 11 మంది సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలు పరీక్షలు రాస్తున్నారని, అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఘన్పూర్ స్టేషన్ శాఖ ప్రెసిడెంట్ అంబటి కిషన్ రాజ్, చేతుల మీదుగా భవిత కేంద్ర విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల శ్రీ ఎం సంపత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సదా మోహన్ స్థానిక లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ అంబటి కిషన్ దిగ్వాంగులైన బాల బాలికలు వారి తల్లిదండ్రులు ప్రత్యేక ఉపాధ్యాయులు కే రాజు డి ప్రవీణ్ కుమార్ ఐ ఈ ఆర్ పి జి రామతులసి %వీ=జ% సిబ్బంది గిరి, సునీత, లవన్, జ్యోతి, శ్రీలత, వెంకన్న, రమేష్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి జిల్లా కేంద్రానికి మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి
:




ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ ,జిల్లెల్ల ప్రశాంత్ మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రానికి నిరుద్యోగ విజయోత్సవ సభకు హాజరవుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గురించి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బొగ్గు గని కేంద్రంగా ఉన్నటువంటి జిల్లా కేంద్రంలో మైనింగ్ యూనివర్సిటీ లేకపోవడం చాలా బాధాకరం కావున వెంటనే జిల్లా కేంద్రంలో మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం లేక విద్యార్థినిలు మరొకర ఇబ్బందులతో చదువులను కొనసాగిస్తున్నారు మరియు నూతన భవనం లేకపోవడం వల్ల ఈ మధ్యకాలంలో విద్యార్థినుల సంఖ్య తగ్గుముఖం పట్టింది కావున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాన్ని వెంటనే ఏర్పాటు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు తెలిపారు మరియు మంథని నియోజకవర్గంలో మెడికల్ కాలేజీని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బసంత్ నగర్ లోని ఎయిర్ పోర్ట్ ను వెంటనే ప్రారంభించాలని జిల్లా అభివృద్ధికి తోడ్పడే విధంగా స్పష్టమైన హామీలు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గద్దల సిద్దార్థ , అభిలాష్ , అనిరు, రాజు, రాహుల్ , ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులబాధలనుపట్టించుకోనికాంగ్రెస్ ప్రభుత్వం

/ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆర్ ఆర్ ఆర్ రోడ్డు భూ నిర్వాసితులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంతమంది పారిశ్రామికవేత్తలకు తలొగ్గి ఔటర్ రింగ్ రోడ్డుకు 28 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు ను ప్రతిపాదిస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల బాధలను ఏమాత్రం పట్టించుకోకుండా అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నదని, దీనివల్ల విలువైన భూములు కోల్పోయి రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడిందని, అన్ని ప్రాంతాలలో ఉన్న విధంగానే 40 కిలోమీటర్ల దూరంకి రీజినల్ రింగ్ రోడ్డును పరిధి పెంచాలని, లేనిచో భూ నిర్వాసితులకు భూమికి భూమి, అత్యధిక నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా భూనిర్వహసితుల కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి, దోనూరు వీరారెడ్డి, దూడల బిక్షం గౌడ్, రమణ గోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కందగట్ల బిక్షపతి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఎశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఉడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, ఆలె చిరంజీవి, ఢిల్లీ మాధవరెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, కదారి ఐలయ్య, బాతరాజు వెంకటేశం, జాల వెంకటేశం, బుడ్డా సురేష్, బండ శేఖర్, కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ గ్రామపంచాయతీ అధికారులు పునర్నిర్మించేలా చొరవ తీసుకోవాలని

## ఒకటో వార్డు రెండో వార్డు లో గల స్థానికులు సమస్యను పరిష్కరించాలని

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



ధర్మసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఒకటి రెండు వార్డుల సీసీ రోడ్డు డ్రైనేజ్ కాలువలు పంచాయతీ అధికారులు పునర్నిర్మించేలా చొరవ తీసుకోవాలని1,2 వార్డులలోగల స్థానికులు గంటే కొమురయ్య పాతపెల్లి కనుకయ్య కనకమ్మ నాగరాజు రవీందర్ మంగళవారం మీడియా ముఖంగా తమగోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ 8 సంవత్సరాల నుండి సైడ్ మురికి కాలువలు లేవని వర్షపు నీరు రోడ్డు వంపుగా ఉండడం వల్ల నిలుస్తున్నాయని ఇండ్లు ఇరుకుగా ఉండటం వల్ల సిసి రోడ్డు వెడల్పుగా పాతకాలంలో వేయలేకపోయారని ఇప్పుడు మేము స్థలం ఇవ్వడానికైనా సిద్ధమని సైడు మురికి కాలువలు నిర్మించి సీసీ రోడ్డు ఎత్తుగా వేయాలని అన్నారు. డ్రైనేజీ సైడ్ కాలువ కొద్ది వరకే ఉండడం వల్ల కాలువ ఉన్న పరిధి ఇండ్ల వారు వాడిన మురికి నీరు వచ్చి కాలువ లేని ఇండ్ల వద్ద నీరు రోడ్డుపై జమ అవుతుందని దీనివల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని చెరువును తలపిస్తుందని వర్షం నీరు జమ అవుతుందని మురికి మలమూత్రాలు బట్టలు ఉతికిన నీరుతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీలో దోమల ఈగల స్వైరవిహారం జరుగుతుందని ఈ నీటి వల్ల కాలనీలో గొడవలు జరుగుతున్నాయని గ్రామపంచాయతీ అధికారులకు సమస్యను చెప్పినప్పటికిని గ్రామసభలో విన్నవించినప్పటికిని మండల ఆఫీసులో చెప్పినప్పటికిని ప్రయోజనం లేకుండా పోయిందని తమ గోడును వెళ్లబోసుకున్నారు. లోతుగా ఉన్న సీసీ రోడ్డుపై వృథ మురికి నీరు చేరడం వల్ల ముసలి వారు చిన్న పిల్లలు జారిపడుతున్నారని ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి రోడ్డు సైడ్ మురికి కాలువలు సిసి రోడ్డు పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి కారోబార్లను వివరణ కోరగా గ్రామపంచాయతీకి సరిపడా నిధులు లేని కారణంగా సైడ్ డ్రైనేజీ కాలువలు సీసీ రోడ్డు పునర్ నిర్మించలేకపోయామని అయినప్పటికిని ఎప్పటికప్పుడు కాలువలు ఉన్నంతవరకు మురికి లేకుండా శుభ్రం చేస్తున్నామని అన్నారు . గ్రామ పంచాయతీకి బడ్జెట్ వచ్చిన తర్వాత పనులు పూర్తి చేస్తామని అన్నారు.

# మనువాది ఎవరు మందకృష్ణ..?

-వర్గీకరణకు మద్దతు తెలిపే వారెవరు-30 సంవత్సరాల గా మాదిగలను మోసం చేస్తున్నావు-స్వలాభం కోసమే నీ పోరాటం-మాదిగలను పావులుగా వాడుకుంటున్న నీకు మాదిగలే బుద్ధి చెబుతారు-15 రోజులకే వనికి పోతున్నావు మందకృష్ణ-మాదిగలకు తాము అండగా ఉంటాం-కారంచేడు పోరాటాన్ని మర్చిపోయావా-మందకృష్ణ పై మండిపడ్డ అంబేద్కర్ మాల సంఘ నాయకులుప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



మనువాదులు ఎవరు మందకృష్ణ అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంఘ నాయకులు మందకృష్ణను ప్రశ్నించారు. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మనువాదుల పార్టీతో చేతులు కలిపిన నీవు మళ్లీ మనువాదు అని అనడం ఎంతవరకు చేస్తామన్నారు. కారంచేడు పోరాటాన్ని మర్చిపోయావా మందకృష్ణ అని ప్రశ్నించారు.స్వలాభం కొరకు 30 సంవత్సరాలుగా మాదిగలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నది నీవు కాదా అని అన్నారు. 30 సంవత్సరాల క్రితం నీవు ఎలా ఉన్నావు..? మీ ఆస్తులు ఏమిటో అందరికీ తెలుసు అన్నారు. మాదిగ దండోరా ప్రారంభం కంటే ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాలు ఎంతో బలంగా ఉన్నాయని గుర్తు చేశారు . మాదిగ దండోరా వల్లే అంబేద్కర్ సంఘాలు ఐకమత్యం కూలిపోయిందన్నారు . కొన్ని పార్టీలకు తొత్తుగా పనిచేస్తూ మాదిగ జాతిని మోసం చేస్తున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలేంటో మీకు తెలుసా అని ప్రశ్నించారు. దేశంలోని ఎన్ని రాష్ట్రాలు వర్గీకరణకు మద్దతు తెలుపుతున్నాయి, తెలిపే రాష్ట్రాలు ఏవో మందకృష్ణకు తెలుసా అని వారన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల లు ఎస్సీలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలు ముందు వరుసలో వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.మనువాద పార్టీతో జతకట్టిన ప్రాంతీయ పార్టీలు మద్దతు తెలిపినట్టు నాట కాలు ఆడుతున్నాయని అన్నారు. మందకృష్ణ ఎన్ని జిమ్మిక్కులు చేసిన వర్గీకరణ జరగదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 15 రోజుల్లోనే మాలలు వారి ఐక్యతను చాటేందుకు మొన్న జరిగిన మాలల సింహగర్జనని దానికి నిదర్శనం అన్నారు. మాలల సింహ గర్జన కు హాజరైన మాల సింహాలను చూసి మందకృష్ణ లో వణుకు మొదలైంది అన్నారు. మాలలను తాతలు, ముత్తాతలు అని మాట్లాడడం మందకృష్ణకు తగదన్నారు. మాదిగలు ,మాలలు తాతలు, ముత్తాతల సమయంలో అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉన్నారని వారు గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ దండోరా ప్రారంభించిన నుండి కొంతమంది మాదిగ మనువాదులు మాలలను దూరం చేస్తున్నారని ఆరోపించారు. మాదిగల్లో ఉన్న జ్ఞానవంతులు, మేధావులు ఎన్నడు కూడా మాలలకు వ్యతిరేకంగా మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. మందకృష్ణ మాలలను మనువాదులు అనడం హాస్యాస్పదమన్నారు. రాబోయే రోజుల్లో మనువాద పార్టీ మందకృష్ణ కు తగిన గుణపాఠం చెబుతుందని జోష్యం చెప్పారు. ఎన్నికల అప్పుడు ఆ మనువాద పార్టీ ఇలాంటి స్వలాభం కోసం పనిచేసే వారిని ఎంపిక చేసుకొని ఓట్లను కూడగట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఏది ఏమైనా తాము మాదిగలకు వ్యతిరేకం కాదని రాజ్యాంగ హక్కు ప్రకారం వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సీ సామాజిక వర్గాలు ఉప కులాలు ఒకటిగా ఉంటూ మనువాద పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈనెల 1న హైదరాబాదులో జరిగిన మాలల సింహగర్జనకు జగిత్యాల జిల్లా నుండి వేలాదిగా, తెలంగాణ రాష్ట్రం నుండి లక్షలదిగా, ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన మాల సోదరులకు కుల బాంధవులకు మహిళలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లో కొనసాగిస్తూ మాల మాదిగలను విడగొట్టి మనువాద పార్టీలకు తగిన బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బలిజ రాజారెడ్డి, ఉయ్యాల శోభన్ బాబు, బద్ది మురళీధర్, భూపెల్లి నగేష్, కండ్లే నరేష్ , బద్రి సురేష్, మైస రాజేష్ ,దామ శ్రావణ్ కోడిపెల్లి సురేష్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఏడాది పాలనపై మాట్లాడే హక్కు బిజెపి నాయకులకు లేదు

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ చేసిన అక్రమాలను గుట్టు చప్పుడు కాకుండా మద్దతు పలికిన బిజెపి నాయకులకు కాంగ్రెస్ ఏడాది పాలనపై మాట్లాడే నైతిక హక్కు లేదని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)అన్నారు.విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి పేద ప్రజలకు పంచుతామన్న ప్రధాని నరేంద్ర మోడీ మాటలు నీటి మూటలు అయ్యాయి అని విమర్శించారు.ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి నాయకుల మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు నల్ల చట్టాలు తెచ్చి రైతుల నడ్డి విరిచింది బిజెపి ప్రభుత్వం కాదా జవాబు చెప్పాలన్నారు బీసీ అని చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ బీసీలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా కేంద్ర ప్రభుత్వం నుండి తెచ్చిన నిధులు సున్నా అని అన్నారు వరంగల్ అభివృద్ధిని చూసి ఓర్వలేకే జిల్లా బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారి మాటలు వరంగల్ జిల్లా ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎండి.యూసుఫ్(తబ్బు)తెలిపారు.

## విజ్ఞాపతులను వినతులను స్వీకరిస్తూ ప్రజల సమస్యలను సావదనంగా వింటున్న:-మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు గారు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.

## మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతా చారి 15 వ వర్ధంతి


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం:డిసెంబర్:03



ఈ దేహం తెలంగాణ తల్లికి అంకితమంటూ రాష్ట్ర సాధనకై తన ప్రాణాలను త్రునప్రాయంగా అర్పించిన తొలి అమరవీరునికి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నేటి ఇట్టి అమరవీరుని నివాళుల నేటి కార్యక్రమానికి వర్కింగ్ ప్రెసిడెంట్ బల్దేవ్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ ,కొంతం యది రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ దయానంద్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ స్వామి, నరేందర్ గౌడ్, విష్ణువర్ధన్, జానకి రెడ్డి, గగన్ కుమార్, శమాల, కే.సురేందర్ రెడ్డి అనిల్ కుమార్, సుదర్శన్ భాస్కర్, కిరణ్ కుమార్, పోచయ్య, స్వరూప, గ్రేటర్ కమిటీ సభ్యులు ఆర్కే భూపాల్, జగన్ యాదవ్, నరసింహ చారి, రమేష్, నజరీన్,ఎల్బీనగర్ భాను ప్రకాష్ రెడ్డి, జంగయ్య,సహదేవ్ చారి, కృష్ణ గుప్తా, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు....

## సొంత ఖర్చులతో ప్రభుత్వ హాస్టల్లో చదువుకునే విద్యార్థిని,విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేసిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధిబీనాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:03



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా సొంత ఖర్చులతో ప్రభుత్వ హాస్టల్లో చదువుకునే విద్యార్థిని,విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి...అనుముల మండలం హాలియాలో విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి...సుమారు 70 లక్షల రూపాయలు విలువ చేసే దుపట్ల విద్యార్థినీలు పేరుతో ఖర్చు చేసి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి..

## కళాకారుడి భౌతిక కాయానికి సిపిఎం నివాళి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామానికి చెందిన మాజీ ప్రజానాట్యమండలి కళాకారుడు కల్లూరి రామకృష్ణ భౌతికకాయానికి సిపిఎం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గతంలో సిపిఎం పార్టీకి అనుబంధ సంఘాలైన ప్రజానాట్యమండలి ఎస్ఎఫ్ఐ లలో కల్లూరు రామకృష్ణ చురుగ్గా పనిచేశాడు. రామకృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఖమ్మంలో వైద్యం తీసుకుంటూ సోమవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో రామకృష్ణ భౌతిక కాయాన్ని తన స్వగ్రామం సింగవరం గ్రామానికి తీసుకురాగా, సిపిఎం పార్టీ తరపున ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ. వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం. పుల్లయ్య రామకృష్ణ భౌతికకయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పదో తరగతి చదువుకుంటూ 2004 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజానాట్యమండలి కళాకారునిగా పనిచేశారని, అదేవిధంగా సిపిఎం పార్టీ చేసిన అనేక పోరాటాల్లో ఆయన చురుగ్గా పాల్గొనేవారు అని సిపిఎం పార్టీకి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోల్లి సత్యనారాయణ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోయం జోగారావు, సిపిఎం నాయకులు మడివి అర్జున్, కల్లూరి లక్ష్మయ్య, ప్రసాద్, గట్టుపల్లి వెంకటేశ్వర్లు, సోందే అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ది ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

/ దోనూరు రాంరెడ్డి ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో ది ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని చౌటుప్పల్ ఆర్డిఓ కు వర్కింగ్ జర్నలిస్టుల ది ప్రెస్ క్లబ్ చౌటుప్పల్ అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో మండలంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సౌకర్యార్థం కోసం పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం ఐదు గుంటల స్థలం ఇప్పించాలని ఆర్డీవో గారిని కోరారు వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని టోల్ ప్లాజా వద్ద జర్నలిస్టుల వాహనాలకు టోల్ ఫ్రీ మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిసాటి నాగరాజు రెడ్డి సాక్షి రిపోర్టర్, ఎస్ శ్రీనివాసులు వార్త రిపోర్టర్, శ్రీనివాస్ చారి వార్తా వేదిక సూర్య రిపోర్టర్, బి జగన్ రెడ్డి మన తెలంగాణ రిపోర్టర్ శ్రావణ్ కుమార్ తెలుగు ప్రభ రిపోర్టర్, ఎరసాని సతీష్ సూర్య సేన రిపోర్టర్, కే లింగం నవతెలంగాణ రిపోర్టర్,పల్లపు కృష్ణ నినాదం రిపోర్టర్ స్వామినాథం ప్రజాస్ఫూర్తి రిపోర్టర్,బి మల్లేష్ ప్రజా జ్యోతి రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశంసా పత్రం అందుకున్న పంచాయతీ కార్యదర్శి గందె రాజేందర్



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 03

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మైలారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు అత్యధిక పని దినాలు కల్పించినందుకు గాను మంగళవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ చేతుల మీదుగా మైలారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్ లు ప్రశంస పత్రం అందుకున్నారు. ఉపాధి హామీలో అత్యధిక పని దినాలకు వెళ్లిన జోగంపల్లి గ్రామానికి చెందిన కౌటం లక్ష్మీనారాయణ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.



## నేతన్న కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుంది

/కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే
ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రజా ఉత్సవాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి అప్పులు కుప్పలుగా చేసిన చరిత్ర మీది ఒక సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలో భాగంగా అన్ని పథకాలు నెరవేరుస్తున్నామని కేటీఆర్ హరీష్ రావు కవితలకు కనిపించడం లేదా అని మండిపడ్డ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఆర్డిడి పద్మ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కులాలు, మతాలకు పార్టీలకు అతీతంగా నిరుద్యోగుల సమ్మె, సకలజనుల సమ్మె వంట వార్పు కార్యక్రమాలు జరిపి తెలంగాణ సాధించుకున్నాము.అటు వంటి తెలంగాణను 10 సంవత్సరాలలో కుటుంబ పాలన చేసి చిన్నాభిన్నం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని,వ్యవస్థలను వాడు కొని మొత్తం కుప్ప కూల్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని అన్నారు.ఏడాది కాలంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్క పథకం అమలుపరుస్తుంటే ప్రతిపక్షాలకు కనపడటం లేదు. 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహించలేదు.. చేనేతలను ఒక ఓట్ల ఆయుధాలుగా మాదిరిగానే వాడుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుంది నేతన్న హస్తం పథకం ద్వారా వారికి వచ్చే వ్యక్తిగత రుణాలు, మగ్గాలకు జియో ట్యాగింగ్ , మరమగ్గాలు అందిస్తాము. చనిపోయిన వారికి ఎటువంటి షరతులు లేకుండా ఐదు లక్షల ఎక్స్గ్రేషియా అందిస్తామని తెలిపారు.

## నూతన పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



లక్ష్మీనగరం గ్రామంలో నూతన ప్రభుత్వ పాఠశాలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంగళవారం ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా సిఎస్ఐ సంస్థ ఆధీనంలో ఉన్న పాఠశాల గత కొంతకాలంగా ఉపాధ్యాయులు లేక మూతపడడంతో ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వేరే గ్రామాలలోని పాఠశాలలకు వెళ్లి విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో లక్ష్మీ నగరంలోని యువత జిల్లా కలెక్టర్ ని ఆశ్రయించగా... వెంటనే కలెక్టర్ స్పందించి పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించి పాఠశాల పునః ప్రారంభం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీంతో మూడు నాలుగు నెలల క్రితం పాఠశాల పునః ప్రారంభం కాబడింది. అయితే సి ఎస్ ఐ పాఠశాలగా ఉన్న పాఠశాలను ప్రభుత్వ పాఠశాలగా గుర్తిస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడడంతో గ్రామస్తులు పాఠశాల ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాలను ప్రారంభించారు. గ్రామంలోని యువత, అధికారులు, గ్రామ పెద్దల కృషితో పాఠశాల ప్రభుత్వ గుర్తింపు పొంది పునః ప్రారంభం కావడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో మండల స్థాయి విద్యాధికారులు,మండల పార్టీ నాయకులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కార్యకర్తలు,విద్యార్థులు స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు

### ఉనికి చెర్ల గ్రామంలో కార్డునెంట్ సర్చ్

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘన్పూర్/ ప్రతినిధి

వరంగల్ కమిషనర్ పోలీస్ ఆదేశాల మేరకు కాజీపేట ఏసీపి పుప్పాల తిరుమల్ సూచన మేరకు ఉనికి చర్ల గ్రామంలో కార్డునెంట్ సర్చ్ చేయడమైనది ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలకు చల్లాన్ వేయడమైనది మరియు 79 వేల మద్యం పట్టుకొని కేసు నమోదు చేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో కాజీపేట ఏసీపి తిరుమల్,ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎల్కతుర్తి ఇన్స్పెక్టర్ కమలాకర్, మరియు కాజీపేట డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు





# ఈర్ష ద్వేషాలు విడనాడి సన్మార్గంలో నడవాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను మోపర్తి డిగేశ్వర్ రావు - లక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతు భారతదేశంలో హిందూమతం రోజు క్షీణించిపోతుంది ఈ సమయంలో హిందువులందరూ ఏకతాటిపై ఉండి హిందూ ధర్మం కోసం ప్రతి ఒక్కరు కంకణా బద్ధులై నడుం బిగించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మరియు గురు స్వాములు తూర్పాటి శంకర్ చింతల సాయిలు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ తిరందాసు జగన్నాథం కుంటల శశికాంత్ గుండెబోయిన అంజయ్య యాదవ్ పాల్సాం రాజేష్ గౌడ్ స్వామిదాస్ కొడెం రాములు పబ్బు కుమార్ పాలమాకుల అశోక్ అనవరాజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ హమీద్ పటేల్

శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 3 (ప్రజాగొంతుక) :



అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతొ,సకాలంలో పూర్తి చేయాలనీ కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ లో 32 లక్షలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేటర్ హమీద్ పటేల్ పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టాలని కాంట్రాక్టర్ కు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ చంద్రయ్య, స్థానిక సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, షేక్ ఇమామ్, సయ్యద్ అమీనుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, కొడిచర్ల రవి, ఖదీర్, సంతోష్, సంజీవ, నరేష్, నారాయణ, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు 66 మోసాలు
## భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం చార్జ్ సీట్ విడుదల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్: డిసెంబర్:03






తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు 66 మోసాలు ఈరోజు భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం చార్జ్ సీట్ ని విడుదల చేయడం జరిగిందిలి.1. మహాలక్ష్మిని మోసం 2. రైతుకు రాని భరోసా 3. కలగానే సొంతిల్లు 4. చీకట్లో నింపిన గృహ జ్యోతి 5. అందని చేయూత 6. కానరాని యువ వికాసం దగా గోరు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో మోసాల గురించి ప్రజా గొంతుకై ప్రశ్నిస్తున్న భారతీయ జనతా పార్టీ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కంటెస్టెడ్ లంకల దీపక్ రెడ్డి రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్ , ప్రజా ప్రతినిధి కోలం సత్యనారాయణ ,కార్యదర్శి ప్రేమ్ ,జూబ్లీహిల్స్ కన్వీనర్ గంగరాజు , సుప్రియ గౌడ్ , సీనియర్ నాయకులు, నాగేష్ ,రాష్ట్ర పదాధికారులు జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాగి సత్యనారాయణ, శివ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు నిరుత్సాహపడొద్దు....

### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ
### పీజేఆర్ స్టేడియంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ..



శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 3 (ప్రజాగొంతుక) : ప్రస్తుత కాలంలో దివ్యాంగులమని నిరుత్సాహపడొద్దని, వికలత్వం అనేది శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ,డీసీ మోహన్ రెడ్డి, డీసీ ముకుంద రెడ్డి,ఎంబీసీ




చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ , జగదీశ్వర్ గౌడ్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. దివ్యాంగులకు వీల్ చైర్స్, చేతి కర్రలను, ట్రై సైకిళ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతిఒక్కరూ తోడ్పాటు అందించాలని అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, దివ్యాంగులను సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా చూడాలని అన్నారు. దివ్యాంగులు వారి అవయవలోపాలను లోపాలుగా భావించి అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యాంగులని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మహిళ స్వయం సహాయక గ్రూపు సభ్యులకు రూ.46 కోట్ల 62 లక్షల బ్యాక్ లింకేజి రుణాల చెక్కును అందజేశారు. పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన వైద్య ఆరోగ్య శిబిరంను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉషారాణి, మల్లీశ్వరి దివ్యాంగులు, నాయకులు ,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ లో ఓదెల మండల
# విద్యార్థులు సాధించిన పథకాలు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



68వ జాతీయ %వా+ఫీ% క్రీడల్లో భాగంగా హన్మకొండ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి విద్యార్థులు 3 విభాగాల్లో పథకాలు సాధించినట్లు ఓదెల ఎఫ్ఎసి ఎంఈఓ ఎర్ర రమేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు, దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందినదొడ్డి కీర్తన %ఖ%17 గర్ల్స్ 52-54 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ , వేల్పుల అక్షిత %ఖ%17 గర్ల్స్ 66-70 కిలోల విభాగంలో లో బ్రాంజ్ మెడల్ ,వేల్పుల అక్షయ %ూమీ% ఓదెల కు చెందిన విద్యార్థి %ఖ%17 గర్ల్స్ 63-66 కిలోల విభాగంలో లో బ్రాంజ్ మెడల్ సాధించి పెద్దపల్లి జిల్లా కు రాష్ట్ర స్థాయి లో 3 పథకాలు సాధించినట్లు తెలిపారు.బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు అక్షయ అక్షిత ఇద్దరు అక్కా చెల్లెళ్ళు కావడం విశేషం. ఒకే ఇంట్లో ఇద్దరు అమ్మాయిలు రాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించడం తో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.పథకాలు సాధించిన విద్యార్థులకు ఓదెల ఎంఈఓ వై,రమేష్ పాఠశాల స్టాఫ్, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మారు మూల గ్రామాల్లో హై ప్రయారిటీ ఆటలో పథకాలు సాధించడం ఊరికే గర్వకారణం అని తెలిపారు.

# అమరుల తగఫలం తెలంగాణ రాష్ట్రం...

### అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండలం కొలనూర్ లో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీ కాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ కోవత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసింది అని అన్నారు.తెలంగాణ ఉద్యమం అనగానే మొదట గుర్తుకొచ్చేది అమరుల త్యాగం అని ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా తెలంగాణ ప్రాంత విముక్తి కోసం , ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చేసిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డది అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అని విధాల ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గసామా డిల్లి శంకర్ , బింగి రాజు , కందుల సదాశివ్ , సామ రాజేందర్ , కొమురయ్య , బండారి చంద్రయ్య , కందుల అశోక్ పటేల్ , మేరా శంకరయ్య , కరక మోహన్ రెడ్డి , మద్యల సంజీవ్ , కర్ర శ్రీనివాస్ రెడ్డి , మారం రమేష్ , సునీల్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా పెద్దపల్లిలో టీటీడీ
# భవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :డిసెంబర్ 3 తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 11న గీతా జయంతిని పురస్కరించుకొని పలు జిల్లాల్లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలను నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగానే మంగళవారం పెద్దపల్లి అరబిందో హైస్కూల్లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగిందని టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మెంగనీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, చిన్నతనం నుండి భక్తి భావం పెంపొందించాలని ఆరవ అధ్యాయం ఆత్మసంయమయోగం 6.7 స్లోకాలను ఈ సంవత్సరం ఆరు ఏడు తరగతులు ఒక విభాగం 8.9 తరగతులు రెండవ విభాగంగా భవద్గీతలోనే 700 శ్లోకాలకు 18 సంవత్సరాలు లోపు వయసు వారికి ఒక విభాగం 18 సంవత్సరాలు పైబడిన వారికి రెండవ విభాగం ఏర్పాటు చేసి ప్రథమ బహుమతి వెయ్యి రూపాయలు ద్వితీయ బహుమతి 750 రూపాయలు తృతీయ బహుమతి 500 రూపాయలు అందిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తరపున గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను అందివ్వడం జరిగిందని చంద్రశేఖర్ తెలిపినారు సీనియర్స్ విభాగంలో ఇండియన్ మిషన్ సెకండరీ స్కూల్ బి సహస్ర 9వ తరగతి విద్యార్థిని ఫస్ట్ ప్రైజ్ ఆల్ ఫోర్ స్కూల్ విద్యార్థిని జే హర్షవర్ధని 8వ తరగతి విద్యార్థిని సెకండ్ ప్రైస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ జి శివమయి థర్డ్ ప్రైస్ జూనియర్స్ విభాగం ఆల్ ఫోర్స్ విద్యార్థిని చెవుల రిశ్విత సెవెంత్ క్లాస్ ఫస్ట్ ప్రైస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ సిక్స్త్ క్లాస్ శ్రీ నిత్య సెకండ్ ప్రైజ్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ సిక్స్త్ క్లాస్ ఎం వర్షిని థర్డ్ ప్రైస్ అలాగే కన్సోలేషన్ బహుమతులు అరబిందో స్కూల్ సంజు శ్రీ ఆల్ ఫోర్స్ స్కూల్ మన్విత వాణి స్కూల్ వి సహస్ర సిక్స్త్ క్లాస్ చల్ల లక్ష్మి నారాయణ విజ్ఞాన్ స్కూల్ నలుగురికి కన్సోలేషన్ బహుమతులు మిగతా వారందరికీ గెలుపొందిన ప్రతి ఒక్కరికి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల కార్యనిర్వహణ అధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాకు అందించడమే కాక అన్నింటికి ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ముఖ్య భూమిక పోషించడం జరిగింది గెలుపొందిన వారందరికీ ప్రైజ్ మనీ కృష్ణమూర్తి చేతుల మీదుగా అందించడం జరిగిందని చంద్రశేఖర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా శ్రీనివాసుని కృపాకటాక్షాలు ఉండాలని నిర్వాహకులు మెంగని చంద్రశేఖర్ తెలియజేశారు.

# పెద్దపల్లి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

### సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష, పోలీస్ అధికారులు.



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి తెలంగాణలో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే యువశక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై దాదాపు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందచేస్తారని రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రేపు తలపెట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,సభా ఏర్పాట్లపై ఆదివారం సాయంత్రం సచివాల యంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, సందీప్ సుల్తానియా, క్రిస్టినా చోంగ్తు, ఫైర్ సర్వీసుల డిజి నాగిరెడ్డి, అడిషనల్ డిజి మహేష్ భగవత్, సిఎంఒ అధికారి వేముల శ్రీనివాసులు,సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హరీష్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సిం హా రెడ్డి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ తదితరులు ఈ సమావేశా నికి హాజరయ్యారు.ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్బంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువతకై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్ %×ు% లో ఎంపికైన 8143 మందికి, 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు. ఈ సభలోనే స్కిల్ యూని వర్సిటీలో బాగస్వామ్యమ య్యే 7 ఏజెన్సీలతో ఒప్పం ద పత్రాలను సంతకం చేయడం జరుగుతుందని,, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ప్రారంభోత్సవం, సి.ఎం కప్ ప్రారంభంలతో పాటు వందలాది కోట్ల రూపాయల విలువైన అనేక కార్యక్రమాలను ముఖ్య మంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు.